ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -184 | పేజీలు - 12 | వెల - 03/- | ఆదివారం 12 అక్టోబర్ 2025



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888




## నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

- మచాడతో ఫోన్‌లో మాట్లాడనని ట్రంప్ వెల్లడి
- ఆమె పోరాటానికి తన మద్దతు ఉంటుందని ప్రకటన

**వాషింగ్టన్, అక్టోబర్ 11 (ప్రజా రిపబ్లిక్)** ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ బహుమతి కోసం ట్రంప్ తహతహలాడిన విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ 'శాంతి' ఆశలపై నీళ్లు చల్లుతూ 2025 నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు, ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న మరియా కొరీనా మచాడోకు నోబెల్ కమి టీ శుక్రవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో మిగతా2లో...

# గ్లోబల్ మార్కెట్లో పోటీపడాలి

- ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి
- ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
- జీఎస్టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
- సాగు వ్యయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ



## ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (ప్రజా రిపబ్లిక్)** దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణతో రైతులు, దేశంలోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయంపై మిగతా2లో...

# నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ బజార్

- అమరావతి నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభం

-మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు మాటామంతీ



**అమరావతి, అక్టోబర్ 11 (ప్రజా రిపబ్లిక్)** మోడరన్ కంటైనర్స్‌తో స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను ఏర్పాటు చేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వినూత్న ఆలోచనతో తొలిసారిగా నెల్లూరులో వీటిని ఏర్పాటు చేశామని వివరించారు. ఇది చూస్తుంటే.. మనం నెల్లూరులో ఉన్నామా? లేకుంటే విదేశాల్లో ఉన్నామా? అనే ఆలోచన వస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మిగతా2లో...

# ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

- కాలుష్య నియంత్రణ అధికారులతో పవన్ చర్చలు



**అమరావతి, అక్టోబర్ 11 (ప్రజా రిపబ్లిక్):** ఉప్పాడ మత్స్యకారులతో చర్చించిన తరవాత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య సమస్యలపై చర్యలకు ఉపక్రమించారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో పవన్ కల్యాణ్ ఇవాళ శనివారం మిగతా2లో...



## వాట్సాప్ లేకుంటే ఏమి...?

- 'అరట్టై' ఉపయోగించండి
- పిటిషనర్‌కు సుప్రీం సలహా

**న్యూఢిల్లీ, అక్టోబర్ 11 (ప్రజా రిపబ్లిక్)** వాట్సప్‌కు పోటీగా తీసుకొచ్చిన స్వదేశీ మెసేజింగ్ యాప్ "అరట్టై' పేరు ఇటీవల నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ దీని ప్రస్తావన మిగతా2లో...

# దళితుల ముసుగులో దగాకోరు రాజకీయాలు

- వైకాపా తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత



**చిత్తూరు అక్టోబర్ 11 (ప్రజా రిపబ్లిక్):** దళితులకు న్యాయం చేయలేని వైకాపా పెద్దలు వారి ముసుగులో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. దళితుల జోలికొస్తే తీవ్ర చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెదురుకుప్పం మండలం దేవలంపేటలో ఇటీవల జరిగిన అంబేడ్కర్ విగ్రహం కాల్చివేత ఘటన నేపథ్యంలో.. శనివారం ఆ ప్రదేశాన్ని మంత్రి పరిశీలించారు.ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా నేతల తీరు మారలేదు. నకిలీ మద్యం తయారీపై కఠిన చర్యలు తప్పవు. సొంత పార్టీ నేతలున్నా చర్యలకు వెనుకాడం. అక్రమాలకు మిగతా2లో...

# పోలీసు విధులకు ఆటంకం

- వైసీపీ నేత పేర్ని నానిపై పోలీసుల కేసు



**మచిలీపట్నం,మన జనప్రగతి అక్టోబర్ 11:** మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి సిహెచ్ రాజా స్పష్టం చేశారు. శుక్రవారం మచిలీపట్నం పోలీసు స్టేషన్‌లో నాని తన అనుచరులతో కలిసి పోలీస్ అధికారి విధులకు ఆటంకం కలిగించారని, ఆర్.పేట సీఐ ఏసుబాబుపై దౌర్జన్యం చేశారని తెలిపారు. ఈ మేరకు చిలకలపూడి స్టేషన్‌లో సెక్షన్ 353,506 క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రవారం వైసీపీ నేత సుబ్బన్నను ఓ కేసు విచారణ కోసం పోలీసులు పిలిచారు. ఈ క్రమంలో అక్కడికి వెళ్లిన పేర్ని నాని సీఐ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు హల్‌చల్ చేశారు. సీఐతో పేర్ని నాని గొడవకు దిగారు. మెడికల్ కాలేజీ ధర్నా కేసులో తన అనుచరుడిని వేధిస్తున్నారని, మిగతా2లో...

# కల్తీ మద్యం గుర్తింపునకు ఏపీఏటీఎస్ ప్రత్యేక యాప్

- బాటిల్ లేబుల్ స్కాన్ చేస్తే తయారీ తేదీ, క్వాలిటీ వివరాలు
- మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు
- కల్తీ మద్యం కేసుపై నాలుగు స్వతంత్ర బృందాలతో దర్యాప్తు
- ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



**అక్టోబర్ 11 (ప్రజా రిపబ్లిక్)**
రాష్ట్రంలో కల్తీ మద్యం విక్రయాలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతికతను ఆయుధంగా ప్రయోగిస్తోంది. వినియోగదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 'ఏపీఏటీఎస్' పేరుతో ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

నవంబర్ నెలాఖరుకల్లా పనులు చేపట్టాలి

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం



2లో

## విలువిద్యను దేశవ్యాప్తంగా ప్రోత్సహించడమే లక్ష్యం

- ప్రధాని మోదీని కలిసిన రామ్ చరణ్, ఉపాసన...
- కొత్తగా ప్రారంభించిన ఆర్చరీ లీగ్ విజయంపై చర్చ



RNI No:/2023/87888

# గ్లోబల్ మార్కెట్లో పోటీపడాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చుందన్నారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

# నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ బజార్

(మొదటి పేజీ తరువాయి)

శనివారం నాడు నెల్లూరు మైపాడు గేటు వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను అమరావతి నుంచి వర్చువల్ విధానంలో సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మహిళా వ్యాపారులతో సీఎం చంద్రబాబు నేరుగా మాట్లాడారు. దుకాణాలు పొందడంతోపాటు నూతన వ్యాపారాలు చేపట్టిన మహిళలు.. తమ ఆనందాన్ని సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అన్ని మున్సిపాల్టీల్లో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు చేశారంటూ వైసీపీని విమర్శించారు. మద్యం అడ్డు పెట్టుకుని తప్పులు మీద తప్పులు చేశారని మండిపడ్డారు. ఇటీవల నకిలీ మద్యం పట్టుకున్నామని.. ఈ కేసులో తమ పార్టీ వారు ఉన్నా.. వారిని సైతం సస్పెండ్ చేశామని గుర్తు చేశారు. కానీ దీనిని సైతం రాజకీయం చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై మద్యం సీసాలపై హాలోగ్రామ్ ఉంటుందని.. దీనిని ఫోన్‌లో స్కాన్ చేస్తే మొత్తం వివరాలు వస్తాయని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో శవ రాజకీయాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలపై నిప్పులు చెరిగారు. తప్పుడు ప్రచారాలు చేస్తే తాట తీస్తానంటూ వారిని హెచ్చరించారు. ఆడబిడ్డల జోలికి వస్తే సహించబోమని క్లియర్ కట్‌గా వార్నింగ్ ఇచ్చారు. తాము మంచిగా ఉంటామని.. మీ జీవన ప్రమాణాల కోసం పని చేస్తామంటూ ప్రజలకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే మెడికల్ కాలేజీలపై సైతం అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కాలేజీలు వస్తే.. 180 సీట్లు అదనంగా వస్తాయని.. తద్వారా పేద వారికి మంచి వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారం చేపట్టిన ఈ 16 నెలల్లో చేసింది ప్రారంభం మాత్రమేనని.. చేయాల్సింది చాలా ఉందన్నారు. అయితే విధ్వంసాన్ని అధిగమించడం అంతా ఈజీ కాదని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకి ఏఐ అవసరమని స్పష్టం చేశారు. విశాఖకి రూ.90వేల కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు. అలాగే రూ.లక్ష కోట్లతో స్టీల్ ఫ్యాక్టరీ విశాఖకు రానుందని ప్రకటించారు. ÷ూష్ట్రంలో నదుల అనుసంధానం చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రస్తుతం నదుల్లో నీరు పుష్కలంగా ఉందని.. ఈ నీటిని రెండు పంటలకి సాగునీరుగా అందిస్తున్నామన్నారు. మెప్మా, డ్వాక్రా ద్వారా లక్ష మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలని ప్రణాళిక రచిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. యితే కూటమి పార్టీలని ఆశీర్వదించాలని ఎన్నికలకి ముందు తాను కోరానని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తానెప్పుడూ చూడని విధంగా నెల్లూరులో జరిగిన ఎన్నికల సభకి ప్రజలు భారీగా తరలివచ్చారన్నారు. అదే చిత్తశుద్ధి, అంకితభావంతో తానూ పని చేస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఒకప్పుడు ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి ఉండాలని భావించామని.. కానీ ప్రస్తుతం ఏ దేశంలో చూసినా మన ఐటీ ఉద్యోగులే ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు. నెల్లూరులో ముందుగానే దీపావళి వచ్చిందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చమత్కరించారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌కి రావడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు. మంత్రి నారాయణ ఎంతో చొరవతో ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ని తీర్చిదిద్దారని తెలిపారు. మహిళలు దుకాణాలకి యజమానులు కావడం తమకు సంతోషం కలిగించిందని ఆయన పేర్కొన్నారు. ఈ స్మార్ట్ స్ట్రీట్ బజార్ లో వినియోగదారులకి ఏ వస్తువు కావాలన్నా లభ్యమయ్యే అవకాశాన్ని కల్పించారు. సోలార్ పవర్‌తో పని చేసే దీపాలు, సీసీ కెమెరాలు, రూఫ్ సిట్టింగ్‌తోపాటు వ్లైె÷ను ఏర్పాటు చేశారు.

# కల్తీ మద్యం గుర్తింపునకు ఏపీఏటీఎస్ ప్రత్యేక యాప్

ఈ యాప్ తో మద్యం బాటిల్‌పై ఉన్న లేబుల్‌ను స్కాన్ చేయడం ద్వారా దాని పూర్తి వివరాలను తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. శనివారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన ఈ కీలక విషయాన్ని ప్రకటించారు.'ఏపీఏటీఎస్' యాప్‌ను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని, మద్యం బాటిల్ లేబుల్‌ను స్కాన్ చేస్తే చాలు, ఆ మద్యం ఎప్పుడు తయారైంది, దాని నాణ్యత ప్రమాణాలు, గడువు తేదీ వంటి కీలక సమాచారం మొత్తం క్షణాల్లో కనిపిస్తుందని మంత్రి రవీంద్ర వివరించారు. ఈ ఆధునిక విధానంతో కల్తీని గుర్తించడం తేలికవుతుందని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఇది ఒక విప్లవాత్మక మార్పు తీసుకువస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య కల్తీ మద్యం వ్యాపారుల గుండెల్లో గుబులు పుట్టించడం ఖాయమని పేర్కొన్నారు.

**పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయారు!**

అంతకుముందు, మాజీ మంత్రి పేర్ని నాని చేస్తున్న ఆరోపణలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. "గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యం కేసులో జైలుకు వెళ్లిన విషయాన్ని నాని మరిచిపోయినట్లున్నారు. ఇప్పుడు మా ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు" అని రవీంద్ర విమర్శించారు.

# తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

**హైదరాబాద్, అక్టోబర్ 11 (ప్రజా రిపబ్లిక్)** టీ స్క్వేర్ నిర్మాణం తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టులపై ఐసీసీసీలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతున్నాయి. రాయదుర్గం సమీపంలో చేపట్టనున్న టీస్క్వేర్ నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. టీస్క్వేర్‌లో ఆపిల్ వంటి అంతర్జాతీయ సంస్థల ఔట్‌లెట్లు ఉండాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ భవనాలను పరిశీలించాలని సూచించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఐకానిక్ బిల్డింగ్‌గా వి-హబ్ ఉండేలా నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శనివారం మధ్యాహ్నం ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీ్గ ÷బైర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం కావాలని అధికారుల ను రేవంత్ రెడ్డి ఆదేశించారు. వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వి హబ్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔ÷-లటెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయడంతోపాటుగా వి హబ్ 24 గంటలపాటు పని చేయాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీల్లో భవనాలను పరిశీలించాలని ఆదేశించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.

# తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

## • హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 11 (ప్రజా రిపబ్లిక్)** తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తమిళనాడు తీరప్రాంతం, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని.. దక్షిణ ఒడిశా నుంచి ఏపీ తీర ప్రాంతం మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని చెప్పింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో.. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగు లాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట,



యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

(మొదటి పేజీ తరువాయి)

శాంతి బహుమతి దక్కకపోవడంపై ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు మరియా కొరీనా మచాడోతో ఫోన్‌లో సంభాషించినట్లు తెలిపారు. 'కొరీనా మచాడోతో ఫోన్‌లో మాట్లాడాను. నా గౌరవార్థం దాన్ని స్వీకరించినట్లు ఆమె నాతో చెప్పారు. అలా అని ఆ బహుమతి నాకు ఇచ్చేయమని నేను అడగలేదు. విపత్తు సమయంలో వెనెజువెలాలోని ప్రజలకు ఆమె చాలా సాయం చేశారు. నేను ఆమెకు తోడున్నా. ఇకముందు కూడా ఉంటా' అని వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి మరియా కొరీనా మచాడోను వరించిన విషయం తెలిసిందే. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేసిన మచాడో వెనెజువెలా ఉక్కు మహిళగా కూడా పేరుపొందారు. టైమ్ మ్యాగజైన్ ప్రచురించిన ప్రపంచంలోని అత్యంత పలుకుబడిగల 100 మంది ప్రముఖుల జాబితాలో కూడా ఆమె చోటు దక్కించుకున్నారు. గత ఏడాది జరిగిన వెనెజువెలా పార్లమెంట్ ఎన్నికలలో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగి ప్రస్తుత అధ్యక్షుడు నికొలస్ మదురో గెలుపొందిన తర్వాత 58 ఏళ్ల మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ శాంతి బహుమతి దక్కడంపై మరియా కొరీనా స్పందిస్తూ.. 'స్వేచ్ఛ కోసం, ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న వెనెజువెలా ప్రజలందరికీ ఈ గుర్తింపు గొప్ప ప్రేరణ ఇస్తుంది. లక్ష్యసాధనలో విజయానికి చేరువలో ఉన్నాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్మాణాత్మక మద్దతు ఇస్తున్న ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నా' అని అన్నారు.

# ఉప్పాడ కాలుష్యంపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు.

## వాట్సాప్ లేకుంటే ఏమి...?

(మొదటి పేజీ తరువాయి)

వచ్చింది. వాట్సప్ ఖాతా పునరుద్ధరణకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అర్టై వాడొచ్చు కదా అని సూచించింది. తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. సామాజిక మాధ్యమాలు ఇలా ఖాతాలను ఉన్నట్టుండి నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తంచేసింది. ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్ ఎందుకు వేశారని అడిగింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిస్తూ.. పిటిషనర్ ఓ పాలీ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. గత 10-12 ఏళ్లుగా వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారు. ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అయితే ఏంటీ? కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని ఉపయోగించొచ్చు కదా..! ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అర్టై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండి. మేక్ ఇన్ ఇండియా! అని సూచించింది. ఈ పిటిషన్ హైకోర్టులో కూడా విచారణకు అర్హమైంది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది. కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.దేశీయ సంస్థ జోహో అభివృద్ధి చేసిన అర్టైకి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఇప్పటికే కోటి మందికి పైగా దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నారు. అర్టై అంటే తమిళంలో పిచ్చాపాటీ సంభాషణ అని అర్థం. ఈ యాప్ ద్వారా మెసేజ్‌లు, వాయిస్, వీడియో కాల్స్ చేసుకోవటానికి, మీటింగుల్లో పాల్గొనటానికి, స్టోరీలు, ఫొటోలు, డాక్యుమెంట్స్ షేర్ చేసుకోవచ్చు.

# దళితుల ముసుగులో దగాకోరు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. నకిలీ మద్యం తయారీలో భాగస్వాములందరిపై కేసులు పెడతాం. అందులోని సూత్రధారులనూ బయటపెడతాం. దీని వెనుక ఉన్న కుట్రలను ఛేదిస్తాం అనిత అని పేర్కొన్నారు. మాజీమంత్రి పేర్ని నాని మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మరీ పోలీసులను బెదిరించడం దారుణమని ఈ సందరభంగా మంత్రి అనిత అన్నారు. అతని చర్యలు పోలీసులను అవమానించేలా ఉన్నాయన్నారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో శనివారం హోం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పేర్ని నానిపై చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వారికి నోటీసులిస్తామని, కేసులు పెడతామని హెచ్చరించారు.

## పోలీసు విధులకు ఆటంకం

(మొదటి పేజీ తరువాయి)

విచారణ పేరుతో రోజూ స్టేషన్ కు పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి రాగానే తానంటే ఏమిటో ఏపీ పోలీసులకు చూపిస్తానని పేర్ని నాని హెచ్చరించారు. ఈ ఉదంతానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో తీవ్రంగా పరిగణించిన ఎస్పీ.. మాజీ మంత్రిపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు.

# విలువిద్యను దేశవ్యాప్తంగా ప్రోత్సహించడమే లక్ష్యం

**ప్రధాని మోదీని కలిసిన రామ్ చరణ్, ఉపాసన... కొత్తగా ప్రారంభించిన ఆర్చరీ లీగ్ విజయంపై చర్చ**

**అక్టోబర్ 11 (ప్రజా రిపబ్లిక్)**



టాలీవుడ్ అగ్రహీరో, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఆయన అర్ధాంగి ఉపాసన కొణిదెల శనివారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఇటీవల తాను ప్రారంభించిన ఆర్చరీ (విలువిద్య) లీగ్ విజయవంతమైన నేపథ్యంలో ప్రధానిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు రామ్ చరణ్ తన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి.ఈ సమావేశంలో, భారతదేశంలో విలువిద్యకు పూర్వ వైభవం తీసుకువచ్చే లక్ష్యంతో ప్రారంభించిన ఆర్చరీ లీగ్ గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు తెలుస్తోంది. దేశంలో ఈ క్రీడను మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడం, యువతను ప్రోత్సహించడం వంటి అంశాలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ప్రధానితో చరణ్, ఉపాసన దంపతులు ఎంతో ఉత్సాహంగా మాట్లాడుతున్న దృశ్యాలు ఫొటోలలో కనిపించాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధనుస్సు చేతబట్టారు.భారత్‌లో ఐపీఎల్, ప్రో కబడ్డీ లీగ్‌ల తరహాలోనే విలువిద్య కోసం ప్రత్యేకంగా 2025లో తొలిసారిగా ఆర్చరీ లీగ్‌ను ఢిల్లీలో నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ, తమిళనాడు, ఝార?ండ్, మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్ సహా మొత్తం ఆరు రాష్ట్రాల జట్లు పోటీపడ్డాయి.

# పీఏబీఆర్ డ్యామ్ ని పరిశీలించిన జిల్లా సిపిఐ బృందం

**మరమ్మత్తులు చేపట్టి 11టీఎంసీల సామర్థ్యంతో నీటితో నింపాలి -సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి**

**అనంతపురం (కూడేరు),అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పిఎబిఆర్)ను శనివారం జిల్లా సిపిఐ బృందం పరిశీలించింది. ఈ బృందంలో అనంతపురం జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పి.నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నారాయణస్వామి మాట్లాడుతూ డ్యాంకు మరమ్మత్తులు చేపట్టకుండా పూర్తిస్థాయి నీటి సామర్థ్యంతో నింపకుండా ప్రభుత్వము, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనివల్ల దిగువ ఉన్న ఆయకట్టు రైతులు సాగునీరు అందక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పిఎబిఆర్ కుడికాలువ ద్వారా 49 చెరువులకు నీటిని అందించాల్సి ఉన్నప్పటికీ డ్యాంకి మరమ్మత్తులు చెయ్యాలన్న పేరుతో పూర్తిస్థాయి నీటిని నింపకుండా
కాలయాపన చేస్తున్నారని దీనివల్ల రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతొందన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న పీఏబీఆర్ డ్యాం జిల్లాలోని రైతులను ఆదుకుంటుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా పీఏ బీఆర్ డ్యాం దిష్టిబొమ్మగా మిగిలిపోతుందని ఆరోపించారు. ఈ డ్యాం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నియోజకవర్గంలోనే ఉందని ఈ ప్రాజెక్టు పై మంత్రికి ఎంతో అనుభవం కూడా ఉందని ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని పూర్తిస్థాయి నీటిని నింపి కుడి కాలువద్వారా రైతులకు సాగునీటిని అందించి చెరువులు అన్నింటిని కూడా నీటితో



నింపాలని విజ్ఞప్తి చేశారు. రబీ సీజన్ ప్రారంభం అయినప్పటికీ కూడా రైతులకు ఇప్పటివరకు సబ్సిడీ పప్పు సెనగ విత్తనాలను అందించకపోవడం శోచనీయమన్నారు.
సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ పీఏ బీఆర్ డ్యామ్ లో ప్రస్తుతం ఐదు టీఎంసీలు నీరు ఉన్నప్పటికీ విద్యుత్ వినియోగానికి 520 క్యూసెక్కుల నీటిని వాడుకొని దిగువకు విడుదల చేస్తున్నారన్నారు. 11 టీఎంసీల నీటి సామర్థ్యం కలిగిన పీఏబీఆర్ డ్యాంకు ఏరోజు కూడా పూర్తిస్థాయి నీటిని నింపలేదని ఆరోపించారు. డ్యాంకు ఉన్న లీకేజీలను మరమ్మత్తులు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. డ్యాము పై పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. పూర్తిస్థాయి నీటి సామర్థ్యాన్ని నింపుకునేందుకు భూ సేకరణ కూడా జరగలేదన్నారు. కుడి కాలువ మొత్తం శిథిలావస్థకు చేరుకున్నదని కాలువకు మరమ్మత్తులు చేయకుండా గాలికి వదిలేసారని ఆరోపించారు. డ్యాం కుడి కాలువ ద్వారా 5 టీఎంసీల నీటిని జిల్లాలోని ఉరవకొండ, రాప్తాడు, సింగనమల, ధర్మవరం నియోజకవర్గం లోని 49 చెరువులకు నీటిని ఇవ్వాలని జీవోలు ఉన్నప్పటికీ కూడా అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలన్నారు. చెరువులు కు, కుడి కాలువకు 5 టీఎంసీలు నీటిని విడుదల చేయకపోతే సిపిఐ పార్టీ రైతుల పక్షాన పోరాటాలకు సిద్ధమవుతుందని తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 57 హామీలను ఇచ్చిందని అయితే వాటిలో కేవలం సూపర్ సిక్స్ పథకాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చిందని అందులో కూడా రైతు భరోసా వాహన మిత్ర ఆటో డ్రైవర్లకు కూడా పూర్తిస్థాయిలో న్యాయం చేయలేక పోయిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాత్రం సనాతన ధర్మం పేరుతో ఆర్ఎస్ఎస్, బిజెపి సిద్ధాంతాలను తల కెత్తుకున్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై ఆర్ఎస్ఎస్ కి చెందిన వ్యక్తి దాడికి పాల్పడ్డాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. కేంద్రంలోని మతోన్మాది బిజెపి ప్రధాన వ్యవస్థలన్నింటినీ తన గుప్పెట్లో ఉంచుకొని రాజ్యాంగ విరుద్ధంగా పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి జె, మల్లికార్జున, కూడేరు మండల కార్యదర్శి నాగేంద్ర పార్టీ నాయకులు సంగప్ప, రైతు సంఘం నాయకులు రమణ, వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాల పంపిణీ

### ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం (రాప్తాడు), అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** వికలత్వాన్ని ఎవరు శాపంగా భావించవద్దని అలాగే వారిని చూసి అవమానించవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల ఎంపిక శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 168 మంది, ఇతర పాఠశాలల్లో 312మందిని మొత్తం 480 మందిని గుర్తించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ మేనరికపు వివాహాల ద్వారా చాలామంది పిల్లలు వికలత్వంతో పుడుతున్నారని దీని వలన వారు పడే ఇబ్బందులు వర్ణణాతీతంగా ఉంటాయన్నారు. అయితే



ఇలాంటి వారిని చూసి ఎవరు కించపరచ వద్దన్నారు. వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మేనరికపు పెళ్లిళ్లపై అవగాహన కల్పించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. పిల్లలు వికలత్వంతో పుట్టినప్పటికీ చాలామంది తల్లిదండ్రులు ఎంతో కష్టపడి వారిని పెంచుతున్నారని రేపు వారు ఉన్నత స్థానాలకు వెళ్ళిన తర్వాత వీరిని ఆదర్శంగా తీసుకుంటారన్నారు. వికలాంగుల కష్టాలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 3 వేలు ఉన్న పింఛన్ ను 6 వేలు చేశారన్నారు. ప్రతి మండలంలో భవిత సెంటర్ కు హాజరయ్యే అంగ వైకల్యం గల పిల్లలకు సెక్యూరిటీ అలవెన్సు కింద 4 వేలు రూపాయలు ఇస్తారన్నారు. ట్రాన్స్ పోర్ట్ అలవెన్సు గతంలో 4 వేలు ఉండగా ప్రస్తుతం 6 వేల రూపాయలు ఇస్తున్నారన్నారు. ప్రతి మంగళవారం అంగవైకల్యం గల పిల్లలకు పిజియోతెరపి, స్పీచ్ థెరపీ, పరిసరాలపైన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఇంకా అనేక ప్రోత్సాహకాలు, సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. వీటన్నింటినీ సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. మరోవైపు ఆర్డిటి సంస్థ కూడా దివ్యాంగుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కొన్ని వేల మంది దివ్యాంగులకు కొత్త జీవితాన్ని ప్రసాదించిన సంస్థ ఆర్డీటీ అన్నారు. ఇలాంటి సంస్థను కాపాడుకునే బాధ్యత మాపై ఉందన్నారు. అందుకే ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కోసం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కూడా కలిసినట్లు వివరించారు. త్వరలోనే ఇందుకు సంబంధించి ఒక శుభవార్త అందుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# జీఎస్టి తగ్గింపుతో వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**అనంతపురం(శింగనమల), అక్టోబర్ 11,( రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలోని కూటమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో ధరల తగ్గుదలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వాణిజ్య సముదాయాల దగ్గరకు వెళ్లి కొనుగోళ్లు చేస్తున్న ప్రజలకు జీఎస్టీ తగ్గింపుతో ద్వారా కలిగే ప్రయోజనాలను తెలిపారు. ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గిస్తూ, వ్యాపారులకు ఊరటనిచ్చే ప్రజా ప్రభుత్వం నిర్ణయం ఈ "జీఎస్టి సంస్కరణలు". ప్రతి కుటుంబం వాడే కనీస వస్తువులైన పాలు, బియ్యం, గోధుమలు, కూరగాయలపై 0 శాతం జీఎస్టీ తగ్గించడం జరిగిందన్నారు. అనంతరం వ్యవసాయ రంగానికి పెద్ద ఊరట కల్పించారన్నారు. ఇందులో భాగంగా ట్రాక్టర్లపై 12 శాతం ఉన్న జీఎస్టీ ని 5 శాతంకు తగ్గించడం ద్వారా



రైతుకు సుమారు రూ.40 వేలు పొదుపు అవుతుందన్నారు. అలాగే ట్రాక్టర్ టైర్లు, విడిభాగాలు పై 18 శాతం నుండి 5 శాతం కు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లు పై 12 శాతం నుండి 5 శాతం కు, సోలార్ పరికరాలు పై 12 శాతం నుండి 5 శాతం కు తగ్గించడం ద్వారా రైతుల ఉత్పత్తి ఖర్చు తగ్గి, లాభాలు పెరుగుతున్నాయన్నారు. చిన్న వ్యాపారాల అభివృద్ధికి, ప్రజల జీవితానికి నేరుగా ఉపయోగపడే విధంగా, ప్రతి కుటుంబం %-% ప్రతి రైతు %-% ప్రతి వ్యాపారికి



లాభం కలిగిస్తాయన్నారు. "జివిస్టి సంస్కరణలు" తీసుకువచ్చి తమకు ఖర్చుల భారాన్ని తగ్గించిన కూటమి ప్రభుత్వానికి,ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్నా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు, ఆకుల విజయ్ కుమార్ (బాబు), జిసీ బాబు, అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ పునర్నిర్మాణమే ఏబీవీపీ లక్ష్యం





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 11,(రిపబ్లిక్ న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్నీ కళ్యాణ మండపంలో విభాగ్ అభ్యాస వర్గ నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్కే కంటి వైద్యశాల అధినేత డాక్టర్ హేమంత్ కుమార్ గారిచే ముందుగా స్వామి వివేకానంద సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాలవేసి,జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హేమంత్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఏబీవీపీని వేదికగా చేసుకుని అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి సుమన్ ప్రసంగిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) 1949 జులై 09 వ తేదీన కేవలం ఐదు మంది విద్యార్థులతో న్యూ ఢిల్లీ ప్రారంభమై మన దేశంలోనే కాకుండా నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించింది. అన్నారు. ఏబీవీపీ నిర్మాణాత్మక కార్యక్రమాలు అయినా జాతీయ భావం దేశభక్తి జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతూ దేశ సేవలో విద్యార్థులను పాల్గొనే విధంగా కృషి చేస్తుందన్నారు. అంతేకాకుండా విద్యారంగ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ముందుండి పోరాడి సాధిస్తుందన్నారు. అలాగే సేవరంగాలలో ఉచిత కోచింగ్ సెంటర్లు , బ్లడ్ డొనేషన్స్, రక్తదాన కార్యక్రమాలు , వరద సహాయలు మరియు కరోనా విపత్కర పరిస్థితులలో కూడా ఏబీవీపీ కార్యకర్తలు తమ వంతు తోడ్పాటు అందించారన్నారు. విశ్వవిద్యాలయాలలో ర్యాగింగ్ ను అడ్డుకుంటుందన్నారు. అలాగే ఏబీవీపీ విభాగ ప్రముక్ ఏబీవీపీ కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు కోరుతో పదివేల మంది ఏబీవీపీ కార్యకర్తలతో చలో కాశ్మీర్ పేరుతో ఏబీవీపీ ఉగ్రవాదులకు సవాల్ విసిరి జమ్ము కాశ్మీర్లో లాల్ చౌక్ లో భారత జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. అలాగే ఏబీవీపీ రాజ్యాంగ రచనలో సలహాలు సూచనలు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ ఎర్రిస్వామి, జిల్లా కన్వీనర్ లు వీరేష్, యుగంధర్, చంద్రశేఖర్ , మారుతి తదితరులు పాల్గొన్నారు

# నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

## -జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్



**శ్రీ సత్య సాయి (క్రైమ్), అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపర్చి బాధితులకు న్యాయం జరిగేలా, సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ కోర్ట్ మానిటరింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని కోర్టు మానిటరింగ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ లకు చెందిన కోర్టు కానిస్టేబుళ్ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నతాధికారులకు నివేదించాలని ఆదేశించారు. అన్ని ట్రయల్ కేసుల్లో సత్వర, సక్రమ విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టులలో ఛార్జ్ షీట్ ఫైల్ చేసిన అనంతరం కోర్ట్ ద్వారా సంబంధిత కేసులలో సి.సి నెంబర్లను తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పెండింగ్ సమన్లు జారీ అయ్యేలా, వారెంట్లు అమలు జరిగేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. నూతనంగా అమలులోకొచ్చిన బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కొత్త చట్టం మేరకు కోర్టు ప్రొసీడింగ్స్ జరిగేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి కోర్టు కానిస్టేబుల్ విధిగా తన పోలీస్ స్టేషన్ కు సంబంధించి కోర్టులో హాజరవుతున్న ప్రతి కేసు గురించి అవగాహన పెంచుకుని సరైన సాక్ష్యాధారాలతోనిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ గారితో పాటు డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, సిఐ బొజ్జప్ప, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి , ఐటీ కోర్ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డి , కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేద్దాం

## -ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్)** ఈనెల 16న శ్రీశైలంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో వేల్పనూరు నందు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, ప్రధాని పర్యటన కమిటీ కన్వీనర్ శ్రీ రెడ్డప్ప శ్రీనివాస రెడ్డి , పార్టీ పరిశీలకుడు వైవీ సుబ్బారావు గార్ల ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం.సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషితో ప్రధాని మోదీ శ్రీశైలం పర్యటన ప్రధాని మోదీ పర్యటనతో శ్రీశైలం క్షేత్రానికి మహర్దశతో పాటు అటవీ ప్రాంతంలో రోడ్ల విస్తరణ సాకారం కానుంది.సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గార్ల కృషితో దేవస్థానం నకు స్థలం సమస్య పరిష్కారం కానుంది. టెంపుల్ కారిడార్ మంజూరుతో క్షేత్రం దశ, దిశ మారి భక్తులకు, పర్యాటకులకు ఆధ్యాత్మిక సౌకర్యాలు మెరుగవుతాయి.నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రధాన మంత్రి మన నియోజకవర్గం నకు రావడం అదృష్టంగా భావిస్తున్నా : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

# విద్యుత్ తీగల దొంగలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు





**గుత్తి అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి మండలం ధర్మాపురం గ్రామం పంట పొలాల్లో విద్యుత్ తీగలను చోరీ చేస్తున్న దొంగలపై చర్యలు తీసుకోవాలని ధర్మాపురం గ్రామానికి చెందిన పదిమంది రైతులు గుత్తి సీఐ రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు శ్రీనివాస్ చౌదరి, నాగేంద్ర, రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ రాఘవేంద్ర బాలరాజు రంగస్వామి తదితరులు మాట్లాడుతూ.. శుక్రవారం రాత్రి పదిమందికి చెందిన రైతుల మోటార్లకు ఉన్న విద్యుత్తు తీగల చోరి చేశారని చెప్పారు. దాదాపు రూ.1.20 నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ కలిసి కట్టుగా పనిచేసి టీడీపీ జెండా ఎగరేద్దాం

## : యువనేత గుమ్మనూరు ఈశ్వర్.





**గుత్తి అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణ టిడిపి కార్యాలయం నందు శనివారం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కార్యకర్తలతో ముఖ్యమైన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు మనకు ఆదేశించిన ఏ పని అయినా కూడా మన నియోజకవర్గం నుండి సూపర్ సక్సెస్ చేసాము అలాగే ఇప్పుడు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమాన్ని కూడా ప్రజల్లో తిరిగి కచ్చితంగా విజయవంతం చేసి మరొక్కసారి మన నియోజకవర్గం సత్తా ఏంటో మళ్లీ చూపించాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ దగ్గర్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ కలసి కట్టుగా కష్టపడి పనిచేసి మన జెండా ఎగరవేద్దామని ఎవరైతే పార్టీకి కష్టపడి పని చేశారో వారిని గుర్తించి రాబోయే స్థానిక ఎన్నికలలో అవకాశం కల్పిస్తామని దగ్గరుండి గుర్తించి సీటు ఇచ్చే బాధ్యత కూడా నేనే తీసుకుంటానని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేశారు..అలాగే గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ ఈ మధ్యన కూటమిలో ఉన్న మన నాయకులు మనలో మనమే తగువులు పడి పోలీస్ స్టేషన్ వరకు వెళ్తున్నారని అలా ఎవరూ చేయకూడదని కూటమిలో ఉన్నప్పుడు అందరూ సర్దుకుని వెళ్లాలని వచ్చే స్థానిక ఎన్నికల్లో మన కూటమి పవర్ కి అపోజిషన్ పార్టీ వాళ్లు నామినేషన్ వేయాలన్నా కూడా భయపడే విధంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలకు గుమ్మనూరు ఈశ్వర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ సీనా రమేష్ రాజా సోము గుత్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తల మారుతి ప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ చిరంజీవి సుంకన్న సుధాకర్ ధర్మాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి బాచుపల్లి మాజీ సర్పంచ్ వెంకటరాముడు నరసింహులు రమేష్ సరోజమ్మ యం ఎస్ భాష మాజీ కౌన్సిలర్ సుంకన్న చెన్నకేశవులు ఊబిచర్ల ఆయకట్టు చైర్మన్ శ్రీనివాసులు మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గుడిమెట్ల గ్రామానికి త్రాగునీటి సమస్యపై తక్షణ పరిష్కారం

## ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య చొరవకు గ్రామస్తుల కృతజ్ఞతలు



**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు అక్టోబర్11 (రిపబ్లిక్ న్యూస్)**
గత వైసిపి పాలనలో నిర్లక్ష్యంతో పాడయిన %PWS (Protected Water Supply%) స్కీమ్ కింద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నడిచిన రక్షిత మంచినీటి ఫిల్టర్ బెడ్ మూలపడటంతో గ్రామస్తులు తీవ్రంగా త్రాగునీటి కొరతను ఎదుర్కొంటున్నారు. కృష్ణా నది సమీపంలో ఉన్నా, త్రాగునీటి కోసం ఎదురవుతున్న ఇబ్బందులు గ్రామస్తులను తీవ్రంగా కలవరపెట్టాయి. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు చందర్లపాడు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దృష్టికి తీసుకురాగ, ఆమె తక్షణమే స్పందించారు. స్థానికంగా ఉన్న %CRUX BIO ETHANOL% కంపెనీ యాజమాన్యంతో చర్చించి, ఫిల్టర్ బెడ్ రీప్లేస్మెంట్ కోసం అవసరమైన రూ.5 లక్షల నిధులను వారం రోజుల వ్యవధిలోనే గ్రామ సర్పంచ్ ఖాతాలో జమ చేయించారు. ఈ నిధుల చెక్కును తంగిరాల సౌమ్య, శనివారం నాడు వారి కార్యాలయంలో గ్రామ సర్పంచ్, కూటమినేతలు మరియు గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రజల సంక్షేమమే నా ప్రాధాన్యత. గ్రామ స్థాయి సమస్యలకు వేగవంతమైన పరిష్కారమే నా విధానం" అని తెలిపారు. అలాగే, గ్రామ ప్రజల తరఫున %CRUX BIO ETHANOL% కంపెనీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలు తంగిరాల సౌమ్య కు కృతజ్ఞతలు తెలుపుతూ, వారంరోజుల్లో త్రాగునీటి సమస్యకు పరిష్కారం అందించ డంలో ఆమె చొరవను అభినందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, కూటమి నేతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మంగునూరి కొండారెడ్డి కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో ప్రముఖుల సందడి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
హైదరాబాద్ నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంగునూరి కొండారెడ్డి కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ హాజరయ్యారు.
ఈ సందర్భంగా వారు పార్టీ ప్రముఖులు, పెద్దలు వైవీ సుబ్బారెడ్డి తో కలిసి వధూ వరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనేక మంది రాజకీయ, సామాజిక ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# "మెప్మా లైవ్లీహుడ్ ప్రమోషన్ ప్యాకెట్" బ్రోచర్ ఆవిష్కరణ

## ఎంపీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా ఆవిష్కరణ



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్11 (రిపబ్లిక్ న్యూస్)**నెల్లూరు జిల్లా, తారపడువు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి తీసుకువచ్చిన "ఒక ఫ్యామిలీ – ఒక వ్యాపార వేత్త" కార్యక్రమం కింద, మెప్మా లైవ్లీహుడ్ ప్రమోషన్ ప్యాకెట్ బ్రోచర్ ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తన నివాసంలో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఈ వినూత్న పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 47 రకాల వ్యాపార యూనిట్ల స్థాపనకు అవకాశాలు లభిస్తున్నాయి. ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి," అని సూచించారు.
బ్రోచర్‌ను ఆర్పీలకు మరియు డిజి లక్ష్మీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, మెప్మా ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యంగా మైనేని రాధాకృష్ణ, నజీము, నెల్లూరి శ్రీను, కనతాల రామకృష్ణ, గడ్డం నాగరాజు, మెప్మా ఇన్‌చార్జ్ %జవీవీ% వెంకట్, %జూ% ప్రసాద్, ఆర్పీలు, డిజి లక్ష్మీలు హాజరయ్యారు.

# శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవస్థాన బోర్డు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహణ





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్ 11: (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవస్థానం బోర్డు డైరెక్టర్లుగా నియమితులైన ఇద్దరు మహిళా సభ్యులు శనివారం విజయవాడ లో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి మరియు మన్నెం కళావతి ఈ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఘన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమెతో పాటు రాష్ట్ర మంత్రి కోలుసు పార్థసారథి, శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, కూటమి నేతలు, దేవస్థాన అధికారులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవస్థానం రాష్ట్రంలోని అత్యంత విశిష్టమైన ఆలయాల లో ఒకటి. రమాదేవి, కళావతి ఈ దేవస్థాన అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తారని నమ్మకం ఉంది," అని అన్నారు. అనంతరం ఆమె ఇరువురిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ నాయకులు, ఇతర కూటమి నాయకులు, భక్తులు భారీగా పాల్గొన్నారు. సంప్రదాయ భక్తి శోభతో ఆలయ ప్రాంగణం ఉల్లాసంగా మారింది.

# మహానందిలో 13న హుండీ కానుకల లెక్కింపు



**మహానంది, అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది దేవస్థానంలో ఈ నెల 13న హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వారితో పాటు కోదండ రామాలయం, వినాయక నంది, అన్నప్రసాద విభాగం, గో సంరక్షణ విభాగాల్లోని హుండీ కానుకలు లెక్కింపు ఉంటుందన్నారు. అభిషేక మండపంలో జరిగే కార్యక్రమానికి సిబ్బంది హాజరు కావాలన్నారు.

# వాహన మిత్ర ఆటో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

## సీఎం, ఉప ముఖ్యమంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్11 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలంలోని గండ్రాయి గ్రామంలో, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన "వాహన మిత్ర ఆటో ర్యాలీ" కార్యక్రమం లో జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా:ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియునందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే అన్నారు: "రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం అనే రెండు రెక్కలపై ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు



మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల కోసం సమన్వయంతోపనిచేస్తున్నారు. వాహన మిత్ర పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు గౌరవం, భరోసా, ఆర్థిక స్థిరత్వం అందిస్తోంది." "ప్రభుత్వ పథకాల సద్వినియో గం ద్వారా ప్రతి కుటుంబం సుఖ శాంతులతో జీవించవచ్చు.గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నేనే



ముందుంటాను," అని చెప్పారు. అనంతరం గ్రామానికి చెందిన 10 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామస్థాయి నేతలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# రైతు సాధికారతే లక్ష్యం : కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

## సరికొత్త పథకాలతో వ్యవసాయ అభివృద్ధికి కొత్త దిశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం, సాధికారత కోసం కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నాయని తెలిపారు. ఇవి రైతులు సద్వినియోగం చేసుకుంటే వ్యవసాయ రంగంలో ఆత్మనిర్భ రత సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. శనివారం న్యూఢిల్లీలో ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ రూ. 24,000 కోట్లతో "ధన్ ధాన్య కృషి యోజన (%బాపీ-ణణఖ్%)" మరియు రూ. 11,440 కోట్లతో "పప్పు ధాన్యాల్లో ఆత్మనిర్భరత మిషన్" ను ప్రారంభించారు. ఈ కార్యక్ర మాన్ని కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా వీక్షించిన కలెక్టర్ లక్ష్మీశ, రైతులు ఈ పథకాలపై అవగాహన పెంపొందించుకొని వాటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు.
ఇటు జిల్లా వ్యవసాయ అభివృద్ధిపై కూడా కలెక్టర్ దృష్టి సారించారు. ప్రకృతి వ్యవసా యాన్ని ప్రోత్సహిస్తూ, పాడి రంగంలో అభివృద్ధికి అవకాశా లు ఉన్నందున, స్పష్టమైన లక్ష్యా లతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించామనివెల్లడించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో వాటి అమలుకు కృషి జరుగుతోందన్నారు. విజయవాడలోని రైతు నిలయం భవనంలో ప్రత్యేక ఏర్పాట్లుఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు విజయవాడలోని రాష్ట్ర వ్యవసాయ



అధికారుల సంఘ భవనమైన రైతు నిలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఉద్యానాధికారి పి.బాలాజీ కుమార్, ఏడీఏ జ్యోత్స్న తదితర వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గం లోని వత్సవాయి మండలానికి చెందిన ఇందుగుపల్లి గ్రామంలో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+టా%) ద్వారానిర్మించిన సీసీ రోడ్లను శనివారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శంకుస్థాపన చేసి ప్రారంభించారు. నిర్మించిన రహదారులు:తేలుకుంట్ల వెంకటి ఇంటి వద్ద నుండి పదిలం గోపాలు ఇంటి వరకుఆర్ %ఒ% బి రోడ్డునుండి స్మశానవాటిక వరకుఇతర అంతర్గత రహదారులుఈ సీసీ రోడ్లు రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబడ్డాయి. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ:అనంతరం గ్రామానికి చెందిన ఇద్దరు



బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చెక్కుల రూపంలో అందజేశారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రతి గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకాలను రూపొందిస్తోంది. తాగునీరు, సీసీ రోడ్లు, వీధిదీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా



పనిచేస్తున్నాం. ప్రజల సహకారంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం." ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు:వత్సవాయి మండల టీడీపీ అధ్యక్షులు వడ్లమూడిరాంబాబుగ్రామ సర్పంచ్ మొల కృష్ణారావు ఎంపీటీసీ చావా నాగేశ్వరరావుగ్రామ ప్రముఖులు, అధికారులు, ప్రజాప్రతినిధులు

# పిఎమ్ఏవై జి+3 ఇళ్ళు బాధితులకు ఎప్పుడు ఇస్తారు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రధాన మంత్రి అవాస యోజన కింద పేదలకు ఇళ్ళు ఇచ్చే కార్యక్రమం 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం ఆనాడు పథకం మొదలు అయిన తరువాత చాలా చోట్ల చాలా మంది ఇళ్లకు అప్లికేషన్ పెట్టుకున్నారు. చాలా మందికి ఇళ్ళు చేతివరకు వచ్చాయి అంటే కట్టడం అయిపోయింది. కానీ నందిగమలో మాత్రం చాలా వరకు పూర్తి కాలేదు హనుమంతుపాలెం రోడ్డులో ఆ అరకొరగా కట్టిన చోట ఇప్పుడు ఏమి జరుగుతుందో అక్కడ ఎలా ఉందో మరి ఆ అధికారు లకే తెలియాలి. అక్కడ పట్టించుకునేవారు లేరు ఇళ్ళకు పెట్టుకుని ఇంకా ఇళ్ళు చేతికి రాక మధ్యలో ప్రభుత్వం మారి వాళ్ళు వచ్చి పట్టించుకున్నట్టు నటించి బ్యాంక్ లో హడావుడి చేసి ఇళ్ళ స్థలాలు కేటాయించిన వారిని హడావుడిగా పిలిచి ఇళ్ళు వెంటనే ఇచ్చే వారిలాగా బ్యాంక్ లో సంతకాలు చేయించుకుని బ్యాంక్ లో టిడ్కో హౌసింగ్ వారి అకౌంట్ లో డబ్బులు వేశారు. తర్వాత ఇల్లులు కట్టలా ఆతర్వాత బ్యాంక్ వారు సంతకాలు పెట్టిన ఇళ్ళ మంజూరు అయిన వారిని టార్గెట్ చేస్తూ ఫోన్, మెస్సేజ్ లు, ఇమెయిల్స్ ఇలా అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారు. కానీ వైస్సార్ పార్టీ ముఖ్యమంత్రి కిక్కురుమనలేదు ప్రజల ఇబ్బందులు పట్టించుకో లేదు. తర్వాత ప్రభుత్వం మారింది తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం వచ్చింది. ప్రజలారా మీకు మేము అండగా ఉంటాము మీకు జిం3 ఇళ్ళు ఇస్తాము. మీరు కట్టిన డబ్బులు వడ్డీతో సహా మాఫీ



చేస్తామని చెప్పారు. ఐతే కొంతమాత్రమే చేశారు ఇంకా చేయాల్సింది ఉన్నది. శాంక్షన్ అయిన వారు బ్యాంక్ వారి వద్ద వడ్డీ పెరిగి సిబిల్ పడిపోయి అద్దె ఇళ్లల్లో అద్దెలు కట్టలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని అధికారులు నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి అధినేతలు, నందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మా సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రజలు మీ మీద నమ్మకంతో బలంగా కోరుతున్నారు.

# పుస్తకావిష్కరణ వేడుకలో పాల్గొన్న పవన్ కళ్యాణ్ కు జనసేన శ్రేణుల స్వాగతం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఓ గౌరవప్రదమైన కార్యక్రమంలో, ఐక్యరాజసమితి పూర్వ ఉప కార్యదర్శి జనరల్ లక్ష్మీ ముర్డేశ్వర్ పురి రచించిన 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఉష్ణంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు సాంస్కృతిక, సాహిత్య ప్రముఖు లు హాజరై పుస్తకంపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మహిళా సాధికారత, సమానత్వం, సమాజంలో మహిళల పాత్రపై ఈ పుస్తక రచయిత ప్రసంగించారు.

# కర్నూలులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' సభకు భారీ ఏర్పాట్లు





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
ఈనెల 16న కర్నూలులో ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే 'సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్' సభ ఏర్పాట్లపై శనివారం విశేష సమీక్షా సమావేశం జరిగింది. రంగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద జరిగిన ఈ సమావేశానికి మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్ నేతృత్వం వహించారు. ఈ సమీక్షలో మాజీ మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే సుచరిత, ఇతర ప్రముఖ నేతలు పాల్గొన్నారు. సభ ఏర్పాట్లు, భద్రత, రవాణా, వేదిక నిర్మాణం తదితర అంశాలపై చర్చ జరిగింది. ప్రధాని మోడీ పర్యటన వివరాలు:ఉదయం సున్నిపెంటహెలిప్యాడ్ చేరే ప్రధాని శ్రీశైలంలో భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దర్శనంఅనంతరం సభా ప్రాంగణంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగంఈ సభకు సీఎం నారా చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కూడా హాజరుకానున్నారు. జీఎస్టీ ప్రయోజనాలు ఏమిటి?
నేతల వివరాల ప్రకారం, కొత్త జీఎస్టీ విధానం వల్ల నిత్యావస రాల ధరలు తగ్గి ప్రతి కుటుంబా నికి వేల రూపాయల ఆదా జరుగుతోంది. ఆటోమొబైల్ సేల్స్ కూడా గణనీయంగా పెరిగాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్రాల్లో జీఎస్టీ షాపింగ్ ఫెస్టివల్స్అక్టోబర్ 16 నుంచి 19 వరకు గ్రాండ్ జీఎస్టీ షాపింగ్ ఫెస్టివల్స్ జరగనున్నాయి. ప్రజల్లో జీఎస్టీపై అవగాహన పెంచి, దాని లాభా లను తెలియజేయడమే ఈ కార్యక్రమాల ఉద్దేశం.

# గాండ్ల కార్పొరేషన్ నూతన కమిటీని తక్షణం నియమించండి

## ఉద్యోగ నియామకాలు జరిపిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

### "అఖిల గాండ్ల తెలికుల ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ





**అనంతపురము సంక్షేమం, అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరు ప్రశంసనీయమని, అదే సమయంలో రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తూ వివిధ సామాజిక వర్గాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తుండడం హర్షనీయమని, అయితే గాండ్ల కార్పొరేషన్ కమిటీ ఏర్పాటులో జాప్యం జరుగుతున్నదని, వెంటనే రాష్ట్ర గాండ్ల కార్పొరేషన్ కు నూతన కమిటీని నియమించి తమ సామాజిక వర్గ గౌరవాన్ని పెంచాలని "అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏజిటియుపిఎస్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వాకాటి హరికృష్ణ విజ్ఞప్తి చేశారు. శనివారం అనంతపురంలోని శ్రీ విజయనగర కాలేజ్ ఆఫ్ లా అండ్ పిజి కోర్సెస్ ప్రాంగణంలోని సెమినార్ భవన్ లో ఏజిటియుపిఎస్ఎస్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జి.నరసింహుడు అధ్యక్షతన నిర్వహించిన అఖిల గాండ్ల తెలికుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వాకాటి హరికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు ఆత్మీయ అతిథులుగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గిరి శ్రీనివాస్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు చీమకుర్తి రెడ్డి రమేష్, జిల్లా గాండ్ల సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, కోశాధికారి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ, గాండ్ల తెలికుల కులస్తులు ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టులకు ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, వెనుకబాటితనాన్ని అధిగమిస్తూ ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సమయంలో ఏ జి టి యు పి ఎస్ ఎస్ బలోపేతానికి గాండ్ల సామాజిక వర్గీయులు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు సహాయ సహకారాలు అందించాలన్నారు. అలాగే కులస్తులందరినీ సమన్వయ పరుచుకుంటూ అభివృద్ధి బాటలో పయనించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమంలో భాగంగా గాండ్ల కులస్తులకు కులవృత్తి పరమైన ఉపాధి అవకాశాలను కూడా కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపాధ్యాయ, కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉద్యోగ అవకాశాలు కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అలాగే మరోమారు ఉపాధ్యాయ, కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతుండడం హర్షనీయమన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 35 మంది ఉపాధ్యాయ, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన నూతన ఉద్యోగులను, వివిధ ఉద్యోగాల్లో పదోన్నతులు పొందిన ఉద్యోగులను, పదవీ విరమణ చేసిన, అలాగే ఈ ఏడాది ఈ ఏడాది ఆగస్టు 15న అవార్డులు పొందిన ఉద్యోగులను శాలువలు కప్పి, మోమెంటోలు అందించి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏజిటియుపిఎస్ఎస్ అనంతపురం రాష్ట్ర శాఖ మహిళా కార్యదర్శి కె విజయలక్ష్మి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేపీ.కుమార్, రాష్ట్ర నాయకులు మల్లికార్జున, చిగిచెర్ల నాగరాజు, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు పెరవల్లి రమేష్, సహాయ కార్యదర్శి బసవరాజు, రామాంజనేయులు, రణకుమార్,
ముత్యాల ప్రసాద్, మహిళా ప్రతినిధులు టీచర్ సుభద్ర, కాలసముద్రం రత్నమ్మ, బచ్చుల శైలజ, అనంతపురం జిల్లా సంక్షేమ సంఘం నాయకులు సుభాష్ చంద్రబోస్, లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, గంగాధర్, రణ కుమార్, ముత్యాల ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కలసి కట్టుగా పుట్టపర్తిని అభివృద్ధి చేద్దాం

## బాబా 100వ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

### పల్లె రఘునాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా బిజెపి నాయకులు





**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను కలిసికట్టుగా కూటమి ప్రభుత్వంలో ఘనంగా నిర్వహిద్దామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి జిల్లా బిజెపి నాయకులకు పిలుపునిచ్చారు. పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిని శనివారం మాజీ ఎమ్మెల్సీ పోతుల సురేష్ తో పాటు జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాయర్ హరికృష్ణ, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సునీల్ వైట్ల , అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్ టౌన్ ప్రెసిడెంట్ కళ్యాణ్ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ బాలగంగాధర్ ట్రెజరర్ సురేంద్ర , కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు జిల్లా బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా పల్లె రఘునాథ్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలవతో సన్మానించారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పల్లె , బిజెపి నాయకులను కోరారు. కూటమి పార్టీల సహకారంతో పుట్టపర్తిని అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని సూచించారు. అదేవిధంగా నవంబర్ మాసంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వందవ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహిద్దామన్నారు. కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రులు, దేశ విదేశాల నుంచి ప్రముఖులు పుట్టపర్తికి విచ్చేస్తారని గుర్తు చేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో సత్యసాయి జిల్లా అభివృద్ధితోపాటు పుట్టపర్తి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులతోపాటు టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు గంగాధర్ నాయుడు అంబులెన్స్ రమేష్ సురేష్ రమేష్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# సమకాలిన రాజకీయాలకు ఆదర్శం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**చౌడేపల్లి అక్టోబర్ 11 రిపబ్లిక్ న్యూస్** సమకాలిన రాజకీయాలకు రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదర్శప్రాయుడని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. శనివారం మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 75వ జన్మదిన వేడుకలను స్థానిక బస్టాండ్లో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్, శెట్టి పవన్ రాయల్, హరీష్ రాయల్, కళ్యాణ్ భరత్ ,రామ్ కి ,మంజునాథ ,నున్న భాస్కర ల ఆధ్వర్యంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పెద్దిరెడ్డి ప్రసంగిస్తూ పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడుగు పెట్టినప్పటి నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు. సిమెంట్ రోడ్లు గ్రామ గ్రామానికి రహదారులు పేదలకు పక్కా గృహాలు మంచినీటి సమస్య తీర్చే గా అనేక చర్యలు చేసినట్లు ఆయన వివరించారు. అక్రమంగా మిథున్ రెడ్డిని లిక్కర్ కేసులో ఇరికించారని అయితే ఇటీవల మొలకలచెరువులో నకిలీ మద్యం తయారు చేసే కేంద్రాన్ని పట్టుకోవడం అందరికీ తెలుసు అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టే నకిలీ మద్యం



తయారు చేస్తున్నప్పటికీ చూసి చూడనట్లు రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి వ్యవహరించడం పట్ల సర్వత్ర నిరసనలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. నకిలీ మద్యం తయారీదారుల నుంచి ముడుపులు తీసుకున్నట్లుగా అందరిలో అనుమానం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లో ఇందుకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి మరల వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు అదే



విధంగా కొలింపల్లి క్రాస్ లో మండల వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అంజిబాబు, రుక్మిణమ్మ,జంగాలపల్లి రమణ, కొత్తకోట షఫీ, మిద్దింటి శంకరనారాయణ, నరసింహులు యాదవ్, బ్యాంకు రెడ్డప్ప ,శెట్టిపేట శంకరప్ప,వెంకటరెడ్డి, శ్రీరాములు, అల్తాఫ్ ,కృష్ణారెడ్డి, సుబ్రమణ్యం రాజు, పుంగనూరు నియోజకవర్గ ఎస్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు అనుప్రియ, యశోద, మండలంలోని వైసిపి నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కైగల్ ఎత్తిపోతల పథకం మండల ప్రజల కళగా మిగలనుందా?



**బైరెడ్డిపల్లి అక్టోబర్ 11 రిపబ్లిక్ న్యూస్!** బైరెడ్డిపల్లి మండల లోని కైగల్ జలపాతం జోరుగా నీటితో పరవళ్లు తొక్కుతున్నాయి,ఆ నీళ్లంతా వృధాగా తమిళనాడు వైపు ప్రయాణిసున్నాయి,ఎప్పుడో 2019 వ సంవత్సరం లో పడ్డ శంకుస్థాపన రాయి ఉలుకులేదు పలుకులేదు అన్న చందంగా ఉంది. అప్పట్లోనే 19 కోట్ల రూపాయల అంచనా వేసి అప్పటి మంత్రి అమరనాథ్ రెడ్డి శిలాఫలకం ఆవిష్కరణ చేశారు అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ ఊసే లేదు ప్రస్తుత 2025 నా మళ్ళీ ఏం ఎల్ ఏ అమరనాథ్ రెడ్డి ఆ నీటిని మండల ప్రజల సాగునీరు,మరియు తాగునీటి కోసం కృషిచేయాలని ప్రజలు కోరుకుంటున్నారు,ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఇటు కర్ణాటక,అటు తమినాడు నుండి యాత్రికులు అధిక సంఖ్యలో వస్తారు,ఇది మంచి టూరిస్ట్ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది,ఇప్పటికైనా కైగల్ ప్రాజెక్ట్ ను కనికరించి ముందుకు తీసుకెళ్లాలని మండల ప్రజల కళను నిజం చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# నీరు ఇస్తే మా ప్రాంత రైతులు బంగారు పంటలు పండిస్తారు

## జిల్లా రైతులకు రూ.240 కోట్లతో మేలైన విత్తనాలు - ఎమ్మెల్యే పరిటాల సునీత





**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్ ),** నీరు ఇస్తే మా ప్రాంత రైతులు బంగారు పంటలు పండిస్తారు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ప్రధానమంత్రి ధన, ధాన్య కృషి యోజన పథకం ప్రారంభం పుట్టపర్తిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే పరిటాల సునీత, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఈ పథకం కింద శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాలను ఎంపిక చేసినందుకు ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ధన, ధాన్య కృషి యోజనకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పథకం కింద ఆరేళ్లలో రెండు జిల్లాల్లో రూ.240 కోట్ల చొప్పున అందజేస్తారన్నారు. మేలైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం, సమతుల ఎరువుల వాడకం, యాంత్రీకరణ, దిగుబడి అనంతర నష్టాలను తగ్గించడం ద్వారా ఉత్పాదకత పెంచడం వంటివి ఉంటాయన్నారు ఈ పథకం ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో రైతులకు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ గారిని ఎమ్మెల్యే సునీత కోరారు. తనకు వ్యవసాయం అంటే చాలా ఇష్టమని ఎప్పుడు సమయం దొరికిన తన వ్యవసాయ క్షేత్రంలో గడుపుతుంటామన్నారు. తన భర్త పరిటాల రవీంద్రకు కూడా వ్యవసాయంలో మంచి దిగుబడులు సాధించినందుకు అవార్డులు వచ్చాయన్నారు. మా ప్రాంత రైతులకు నీరు లేక సరిగా పంటలు పండించలేకపోతున్నా రన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ వలన హంద్రీనీవా నీరు రావడంతో రైతులకు చాలా మేలు జరిగిందన్నారు. అన్ని ప్రాంతాలకు నీరు అందించగలిగితే జిల్లాలో వ్యవసాయం వేరే విధంగా ఉంటుందన్నారు. చాలామంది సాంప్రదాయ పంటలు సాగు చేసే నష్టపోతున్నారని వాటి స్థానంలో చిరుధాన్యాల సాగు చేపడితే లాభాలు తీసుకోవచ్చన్నారు. ఆ దిశగా రైతులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# పీఎం ధన్ ధాన్య కృషి పథకం ద్వారా జిల్లాకు ఎంతో లబ్ధి

## -ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

### -పీఎం ధన్-ధాన్య కృషి యోజనతో జిల్లా అభివృద్ధి -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్






**అనంతపురం అగ్రికల్చరల్, అక్టోబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):** న్యూఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ (ఎన్.ఏ.ఎస్.సి) నుంచి శనివారం నిర్వహించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండిడికెవై) పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ భారత దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొన్నారు.అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నుంచి వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఏడిసిసి బ్యాంక్ చైర్ పర్సన్ ఎం.కేశవరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ ఎన్.వెంకటేష్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆర్డీటీ ఏకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ జి.నారాయణస్వామి, రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ నరేష్, బిజెపి పార్లమెంట్ ఇంచార్జ్ లలిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రైతులు ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామన్నారు. పాల ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, వ్యవసాయ రంగంలో నేడు ధనధాన్య కృషి యోజన, పప్పుధాన్యాల ఆత్మ నిర్భరత అనే రెండు పథకాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏ పథకం ప్రారంభించిన పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామని, రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని, రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఏనాడు పట్టించుకోలేదని, రైతులు ముఖాల్లో ఆనందం చూడాలనేదే మా మొదటి ప్రాధాన్యత అని, రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మొట్టమొదటిగా వెనుకబడిన అనంతపురం జిల్లాని ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన స్కీంకు ఎంపిక చేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. భారత దేశంలోనే అత్యంత అల్ప వర్షపాతం నమోదు కాబడే రెండవ జిల్లా అయిన ఈ జిల్లాకు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ధిచేకూరుతుందన్నారు. వ్యవసాయానికి సంబంధించి మేలైన విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఎరువుల వాడకం, యాంత్రీకరణ ద్వారా ఉత్పాదక శక్తిని పెంచడం, పంట సాగుల ప్రోత్సాహం అందించడం పాడి మరియు చేపల పెంపకంతో సమీకృత వ్యవసాయం చేసేలా చేయూత ఇవ్వడం కోల్డ్ స్టోరేజ్ లు, ప్యాకేజింగ్ మరియు గ్రేడింగ్ యూనిట్లు, వేర్ హౌజ్ ఏర్పాటు చేయడం, రైతులకు తక్కువ వడ్డీ కే స్వల్ప మరియు దీర్ఘకాలిక రుణాలు అందించే ప్రక్రియ మరింత సులభతరం కావటం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ప్రోత్సహించడం, డ్రిప్ ఇరిగేషన్ ను మరింత విస్తరించడం, చెరువులని, కుంటలని పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రత్యేక చొరవతో అనంతపురం జిల్లాలో డ్రిప్ సౌకర్యం ప్రతి రైతుకి అందజేసినందువల్ల డ్రిప్ సౌకర్యాన్ని ఉపయోగించుకున్న జిల్లాగా దేశంలో రెండవస్థానాన్ని పొందిందని, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అనంతపురం జిల్లా ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఏపీగా పిలవబడుతోందన్నారు. ఎన్నో అద్భుతమైనటు వంటి అవకాశాలు పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం ద్వారా రైతులకు సహాయం చేస్తునందుకు జిల్లా వాసుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం అమలు వల్ల జిల్లా అభివృద్ధికి ఎంతో ఉపయోకరంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద దేశంలో 100 జిల్లాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించగా, అందులో అనంతపురం జిల్లాతోపాటు శ్రీ సత్యసాయి, అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య జిల్లాలు ఉన్నాయన్నారు. ఈ పథకం అమలుతో జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం, పంట వైవిధ్యం పెరుగుదల, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, పంట అనంతర నిల్వ మరియు విలువ జోడింపును పెంచడం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేయడం లక్ష్యాలుగా ఉన్నాయన్నారు. పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకంను సమర్థవంతమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపి పిడి రఘునాథ రెడ్డి, డిసిఓ అరుణకుమారి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, డిఆర్డీఏ పిడి శైలజ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజేష్, రెడ్స్ సంస్థ భానుజ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ నుండి ధర్మపురికి బస్సు పునరుద్ధరించండి.

## రాయికల్ మండల వీరాపూర్ ఆలూరు గ్రామాల ప్రజల విజ్ఞప్తి




**రాయికల్ పట్టణం అక్టోబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం నుండి ధర్మపురి పుణ్య క్షేత్రానికి బస్సు నడపాలని రాయికల్ మండల ప్రజలు కోరుతున్నారు గతంలో కొరుట్లానుండి రాయికల్ ద్వారా వీరాపూర్ ఆలూరు రాజనగరం రంగపేట లసిందేపల్లి అర్పెల్లి గుల్లకోట కల్లెడ మీదుగా చిన్నాపూర్ నేరెళ్ల ధర్మపురికి కోరుట్ల డిపో నుండి బస్సు సౌకర్యము ఉండెను అట్టి బస్సును మళ్లీ పునరుద్ధరించాలని రాయికల్ పట్టణ ప్రజల కోరుతున్నారు దీని ద్వారా రాయికల్ మండలానికి బస్సు సంబంధం లేకుండా ఉన్న ఆలూరు వీరాపూర్ రాజనగరం మండలంలకు రాయికల్ మండలానికి రావడానికి ఈ బస్సు సౌకర్యం వీలుంటుంది తప్పనిసరిగా ఇట్టి బస్సు ను పునరుద్ధరించాలని ఆలూరు వీరాపూర్ రాజనగరం మండల ప్రజలు కొరుట్ట డిపో మేనేజర్ కు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి జగిత్యాల డిపో మేనేజర్ కు రాయికల్ మండల ప్రజలు విజ్ఞప్తి చేశారు

# ఆ పార్టీలకు బిసి రిజర్వేషన్ల పై చిత్త శుద్ధి లేదు

## బిజెపి జిల్లా కార్యదర్శి జంటు పల్లి వెంకట్



**వికారాబాద్ జిల్లా అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
బీసీ రిజర్వేషన్ ప్రక్రియలోదొంగ దొంగ అంటే నేను కాదు నేను కాదు అన్నట్టు, కాంగ్రెస్, బిఆర్ ఎస్ తిరు ఉందని,ఆ రెండు పార్టీలకు రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని వికారాబాద్ జిల్లా బిజెపి కార్యదర్శి జంటుపల్లి వెంకట్ అన్నారు. రిజర్వేషన్ అమలులో బిజెపి పార్టీ పాత్ర పేరు చెప్పి బురదజల్లే రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకుల తీరు ను బిజెపి కార్యదర్శి జంటుపల్లి వెంకట్ ఖండించారు. ఈ సందర్భంగా శనివారం వెంకట్ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ..ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలు ప్రజల హక్కులు సాధించుకునే విధంగా అతిపెద్ద రాజ్యాంగం మన దేశం లో ఉందని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లో పొందుపరిచిన విధంగా రిజర్వేషన్ సాధన కోసం పోరాడాలని అన్నారు. తమిళనాడు రాష్ట్రంలో అమలు చేసుకొన్నవిధంగా మన రాష్ట్రంలో కూడా అమలు చేసే విధంగా ప్రయత్నాలు చేయాలని ఉండగా, స్వార్థ రాజకీయాల కోసం ఇతర పార్టీల పై బురద చర్ల రాజకీయాలు మానుకోవాలని అన్నారు. అంతేగాని చిత్తశుద్ధి అవగాహన లేకుండా అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ పార్టీలు బిజెపి పార్టీ పై బురద చల్లడం తగదని హెచ్చరించారు. దేశంలో రాజ్యాంగం అందరికీ సమానమని రాజ్యాంగ బద్ధకంగా వెళితే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. బిజెపి పార్టీ దేశంలో అమలు చేస్తున్న ఆర్టికల్ 370 కానీ, త్రిపుల్ తలక్, ఇలాంటివి ఎన్నో ఉన్నాయని ఉదాహరణ చెప్పుకొచ్చారు. రిజర్వేషన్ సాధన కోసం బిజెపి ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉందని అన్నారు.

# శాంతిపురం మండలంలో ప్రకృతి సేద్యానికి ఉత్సాహం

## - రైతులు, అధికారులు సమావేశం



**శాంతిపురంరిపబ్లిక్ న్యూస్అక్టోబర్ 11:**
శాంతిపురం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా రైతులు, అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో ప్రస్తుతం ప్రకృతి సేద్యం చేస్తున్న 386 మంది రైతుల సంఖ్యను వచ్చే నెలలో రెండింతలు పెంచాలని నిర్ణయించారు. సమావేశంలో మాట్లాడిన రైతులు, ప్రకృతి సేద్యానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయం, అవగాహన కార్యక్రమాలు గ్రామ స్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించి పర్యావరణానికి మేలు చేసే ప్రకృతి సేద్యాన్ని విస్తరించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రైతుల సూచనలకు స్పందించిన అధికారులు, ప్రకృతి సేద్యం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. పంట ఉత్పత్తి ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగేలా పలు శిక్షణ కార్యక్రమాలు, సాంకేతిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు హరినాథ్ రెడ్డి, చంద్రకళ, డిపిఎం అమృతవల్లి, ఎపిఎం శ్రీనివాసులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయం పెరిగి, భూసారవంతత కాపాడబడుతుందని పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా శాంతిపురం మండలంలో ప్రకృతి వ్యవసాయ ఉద్యమానికి కొత్త దిశ లభించిందని అందరూ అభిప్రాయపడ్డారు.

# కుప్పం నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు



**రామకుప్పం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 11**
కుప్పం నియోజకవర్గం లో పలు మండలంలో పుట్టినరోజుఘనంగా జరిపించడం జరిగింది చిత్తూరు జిల్లా పెద్దదిక్కు అయిన పెద్ద రెడ్డి రామచంద్ర రెడ్డి గారి అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న రామకుప్పం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజలు పెద్దలు గౌరవనీయులు మంచి మనసున్న మహా నాయకుడు పేదల పాలిట పెన్నిధి మంచికి మారుపేరు పెద్దరికానికి సరైన చిరునామా ఎల్లప్పుడూ చిరునవ్వు చిందిస్తూ ఆప్యాయంగా పలికి పలకరించి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు జరిపించుకోవాలని మండలాల్లో ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించుకోవడం జరిగినది

# శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలికి తంబళ్ళపల్లి రమాదేవి ప్రమాణ స్వీకారం





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్11 (రిపబ్లిక్ న్యూస్)**
నేడు ప్రముఖ పుణ్యక్షేత్రంగా నిలిచిన విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులుగా నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఈ ప్రముఖ దేవస్థాన ధర్మకర్తల మండలిలో సభ్యురాలిగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా ను. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి త్రిమూర్తుల వలె కృషి చేస్తున్నారు. ఇదే ధారలో సనాతన ధర్మ పరిరక్షణ కోసమే ఈ దేవస్థాన ధర్మకర్తల మండలి నేడు ఏర్పడింది."ధర్మో రక్షతి రక్షితః" అనే సూక్తిని ఆదర్శంగా తీసుకుని మా వంతుగా ధర్మ పరిరక్షణ కోసం పాటుపడతాం" అని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో ధర్మకర్తల మండలిలో చైర్మన్‌గా బొర్రా రాధాకృష్ణ ను ప్రతిపాదించడ మయ్యింది. ఆయనకు మరియు మండలిలో నియమితులైన ఇతర సభ్యులకు రమాదేవి శుభాకాంక్షలు తెలిపారు.ప్రమాణ స్వీకార అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచ నాలతో నూతన కమిటీని ఆశీర్వదించారు. అనంతరం, మండలి సభ్యులు ఆలయ మర్యాదలతో అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, ప్రభుత్వ విప్ మరియు నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని రమాదేవి కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాయికల్ కేశవనాథ ఆలయంలో ""హలో శ్రీనివాస్ చలో కరీంనగర్"" పోస్టర్ విడుదల



**రాయికల్ పట్టణం,అక్టోబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
హలో శ్రీనివాస చలో కరీంనగర్ శ్రీనివాసుల సేవా సమితి రెండవ వార్షికోత్సవ ఉత్సవానికి రాయికల్ పట్టణము చిన్న కేశవ నాత పంచముఖ లింగేశ్వర సూర్యనారాయణ సిద్ధి వినాయక వెంకటేశ్వర శ్రీదేవి భూదేవి సతీసమేతంగా గుడికోట సమూహములో ఏర్పాటుచేసిన శ్రీనివాసుని పోస్టర్ ఆవిష్కరణ చేసారు ప్రోగ్రాంకు సంబంధించిన సమావేశంకూడా చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి రాయికల్ మండలంలో కూడా ఉన్నటువంటి ప్రతి శ్రీనివాసుడు తప్పకుండా రావాలని కోరడం జరిగింది ఆరోజు ఏదైతే ఉందో ఉమ్మడి జిల్లా కరీంనగర్ శ్రీనివాసులు ఒకే వేదిక మీద దాదాపు 2000 నుంచి 3000 మంది సినిమా ఒకే వేదిక మీద వరల్డ్ బుక్ రికార్డ్ నమోదు కార్యక్రమం ఉన్నది కాబట్టి ఈ ప్రోగ్రాంని విజయవంతం చేయాలని ప్రతి శ్రీనివాసుని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జగిత్యాల గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయికల్ శ్రీనివాస్ మిత్రులు డాక్టర్ కటకం శ్రీనివాస్ గుర్రాల శ్రీనివాస్ గడ్డలా శ్రీనివాస్ మోర శ్రీనివాస్ అంకం శ్రీనివాస్ ఉడుత శ్రీనివాస్ పాల్గొనడం



## ఆదివాసి తోటి జాతి సమస్య పరిష్కారానికి కామ్రేడ్ చాడ వెంకటరెడ్డిని మద్దతు కోరిన

# తోటి సంక్షేమ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కురిసేంగ వేణు

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
ఆదివాసి తోటి జాతి పలు సమస్యల పరిష్కారానికి మద్దతు ఇవ్వాలని కామ్రేడ్ చాడ వెంకటరెడ్డినీ కలిసి మద్దతు కోరిన తోటి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కురిసెంగ వేణు ఆదివాసిఉద్యమాలలో వామపక్షాల మద్దతు తప్పనిసరి అని రాజ్యాంగ పర హక్కులను కాల రాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టే తరుణంలో మరియు ఆదివాసి తోటి జాతి పలు హక్కులను అమలుపరిచే వైనపు పోరాటంలో వామపక్షాల గట్టిగలం కూడా విన్నపించే వినిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ కౌన్సిల్ మెంబర్ చాడ వెంకట్ రెడ్డి కలిసి విన్నపించడం జరిగింది మరియు గ్రామస్థాయి నుండి ఆదివాసి బిడ్డలకు ముఖ్యంగా తోటి జాతి పివిటిజీలకు కావలసిన మౌలిక సదుపాయాల సంఘర్షణ పోరాటంలో ప్రజా సంఘాలతో పార్టీల ఆవశ్యకత ఎంతో ఎలా ఉందని అందుకే అన్ని పార్టీల నాయకుల్ని కలుస్తూ తమ జాతి పడుతున్న వేదనను వివరిస్తూ మద్దతు కోరుతున్నామని ఈ



సందర్భంగా వారు అన్నారు
స్పందించిన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ముందుగా తోటి జాతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపికైన కురుసంగ వేణు అభినందిస్తూ ఆదివాసి ఉద్యమాలలో కీలక చురుకైన పాత్ర ఎంతగానో వేణు గారిది ఉందని దాదాపు 20 నుండి25 సంవత్సరాల ఉద్యమ భావాజాలనే ప్రస్తావిస్తూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ తమ జాతికి అందిస్తానని మరియు ఆదివాసీలు పడుతున్న అష్ట కష్టాలు తన అనుభవించి ఉన్నానని గమనించి ఉన్నానని ఆదివాసి జాతిగా బిడ్డగా పుట్టకపోయినా వారి కష్టాలు కన్నీళ్లు తను ఎరిగి ఉన్నవాడని నా పరంగా మరియు పార్టీ పరంగా వ్యక్తిగతంగా వ్యవస్థ పరంగా తాను ఆదివాసి తోటి జాతికి మరియు ఆదివాసి పి వి టీజీలకు ఆదివాసీల న్యాయపరమైన ఉద్యమాలకు తప్పకుండా మద్దతు అందిస్తానని ఈ సందర్భంగా వారన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి తోటి జాతి రాయికల్ మండల నాయకులు కురిసింగ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ విస్డమ్ హైస్కూల్ లో ప్లానిటోరియం "షో" సాంకేతిక పరిజ్ఞానం ఉజ్వల భవిష్యత్ కు మార్గం

## -విస్డం కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపురాజు రెడ్డి



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 11, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణం విజ్డం హైస్కూల్ లో రోబో చాంప్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లానిటోరియం షో ని నిర్వహించారుఈ కార్యక్రమం లో విద్యార్థులకు అంతరిక్షంలో గల వాతావరణం,గ్రహాలు, నక్షత్రాలు, చంద్రుడి మీద ఉండే వాతావరణం, ఉపగ్రహాల ప్రయోగం,సముద్రం లోపల నివసించే జీవులు, సముద్ర గర్భంలో ఖనిజాలు, శిలాజాలు,నీటి యొక్క అలజడుల గురించి ఈ షో ద్వారా పూర్తి అవగాహన కల్పించారు. విద్యార్థులు అందరూ నిజమైన అనుభూతిని పొందామని, తరగతి లో పాఠాలు వినడం తో పోలిస్తే ఎంతో పరిజ్ఞానం పొందగలిగామని సంతోషం వ్యక్తం చేసారు.పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం తో ప్రపంచం రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతుందని,దానితో పోటీ పడాలంటే విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం తప్పనిసరి అని, తద్వారా విద్యార్థుల ఆలోచన విధానం, పరిధి పెరుగుతుందని,భవిష్యత్ రోజుల్లో నూతన ఆవిష్కరణలకు పాఠశాలలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు పునాది అని అన్నారుసాంకేతికతను చెడు కోసం కాకుండా, మంచి పనులకు ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గుత్తి పట్టణ అధ్యక్షులు యం కే చౌదరి పరామర్శించిన గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గుత్తి పట్టణ టిడిపి అధ్యక్షులు ఎంకే చౌదరి అనారోగ్యం కారణంగా హాస్పిటల్ చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న గుమ్మనూరు ఈశ్వర్ ఎంకే చౌదరి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి త్వరగా కోలుకొని కోరుకొనుచు ప్రత్యక్ష రాజకీయాలలో తిరగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ మరియు మండల కూటమి నాయకులు పాల్గొన్నారు...

# కేంద్రం రైతులకు రూ.42 వేల కోట్లతో కొత్త స్కీమ్

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం (శింగనమల),అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**
బుక్కరాయసముద్రం మండలంలోని రెడ్డిపల్లి గ్రామం నందు ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లిలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన ప్రోగ్రామ్ లో భాగంగా రూ.42 వేల కోట్ల రూపాయలు విడుదల చేయగా, ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ వ్యవసాయం మరియు ఆధారిత విభాగాలకు ఈ ప్రధాన మంత్రి ధన్ ధాన్య యోజన కింద ప్రధాని నరేంద్ర మోడీ విడుదల చేసిన వివిధ పథకాల గురించి, నీరు సద్వినియోగం కింద డ్రిప్ సరఫరా చేయడంలో అనంతపురం జిల్లా 2వ స్థానంలో నిలిచిందని తెలియచేస్తూ, పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాల నుండి అధికారులు హాజరై రైతులకి ఆయా విభాగాల్లో నూతన సాంకేతికతను, యాజమాన్య పద్ధతులు, వివిధ పథకాల



గురించి తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం రేకులకుంట నుండి డా.విజయ్ శంకర్ బాబు మాట్లాడుతూ పంటలకు ఎరువులను తగిన మోతాదులలో ఉపయోగించడం వలన భూమిని ఆరోగ్యాంగా ఉంచవచ్చని తెలియచేసారు. డా.వసుంధర వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపల్ మాట్లాడుతూ వ్యవసాయ పంటలో తగిన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయంలో మెట్ట ప్రాంతం అయిన అనంతపురం జిల్లాలో నీరు సద్వినియోగం చేసుకొని పంట దిగుబడులు తీసే విధంగా ఎపిఎమ్ఐపీలో ఉన్న వివిధ పథకాల గురించి ధనుంజయ మాట్లాడడం జరిగింది. అదే విధంగా రైతులకి పాడి మీద ఉన్న ఆసక్తితో నూతన టెక్నాలజీ ను



వినియోగించుకొని అధిక ఆదాయం సాధించవచ్చు. అలాగే ఈ మంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ నుండి శనివారం ఈ ప్రాజెక్టులను విడుదల చేయడం జరిగిందని డా.రామచంద్రారెడ్డి తెలియచేసారు. పద్మలత వ్యవసాయ, ఉద్యాన పంటల్లో సూక్ష్మ జీవుల వినియోగించడం వలన పంట నష్టం తగ్గించుకోవచ్చని, అలాగే భూమిని సారవంతంగా చేసుకోవచ్చని తెలియచేసారు. ఉద్యాన విభాగంలో రైతులకు అందుబాటులో ఉన్న వివిధ పథకాల గురించి ఉద్యాన అధికారి శైలజ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి సునీత (ఎంపిపి ), వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం, రెడ్డిపల్లి సిబ్బంది మరియు జిల్లాలో వివిధ మండలాల నుండి 400 రైతులు పాల్గొన్నారు.

# అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు

**నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమనిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి**

**నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం**

**నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి**




**నంద్యాల క్రైం, అక్టోబర్11, (రిపబ్లిక్ న్యూస్):** సబ్ డివిజన్ నందు రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాలలో తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని, ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించిన వారిపై ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం చర్యలు తప్పవని శనివారం నంద్యాల ఏఎస్పీ హెచ్చరించారు. ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు, సూచనలు పాటిస్తూ షాప్ లు ఏర్పాటు చేసుకొని టపాసులను విక్రయించాలని విక్రయదారులకు, సంబందిత అదికారులకు నంద్యాల ఏఎస్పీ ఆదేశించారు. దీపావళి పండుగ నేపథ్యంలో నంద్యాల ఏఎస్పీ ఆదేశాలతో ఫైర్ క్రాకర్స్ షాపు నిర్వహకులు ఎక్కువగా క్రాకర్స్ నిల్వలు ఉంచిన, వాటిపై ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా.. లేదా.. అనే విషయమై పోలీసు అదికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడము జరుగుతుంది. నంద్యాల సబ్ డివిజన్ నందు దీపావళి టపాకాయలు విక్రయదారులు జనసంచారం ఉన్న ప్రదేశాలలో, ప్రజల నివాస ప్రాంతాలలో టపాకాయలు విక్రయించరాదని, ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే ప్రభుత్వ నిబందల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి. బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను తపాకాల విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు.ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ 112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా సమాచారం అందించాలని, ఉంచుతామని నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి విజ్ఞప్తి చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ బాలిక దినోత్సవం

**ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో 50 మంది బాలికలకు నిత్యావసర కిట్ల పంపిణీ**

**ఎయిమ్ ఫర్ సేవ బాలికల చాత్రాలయంలో నిర్వహణ -బాలికలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో అగ్రస్థానం చేరుకోవాలి: డాక్టర్ రవి కృష్ణ**







**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** శనివారం ప్రపంచ బాలికా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, మహానంది మార్గంలో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ బాలికల చాత్రాలయంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, ఆత్మకూరు నాగభూషణం శెట్టి చారిటీస్ చైర్మన్ ఆత్మకూరు సుదర్శనం శెట్టి సౌజన్యంతో 50 మంది బాలికలకు నిత్యావసర కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు సుదర్శనం శెట్టి మాట్లాడుతూ కుటుంబంలో బాలికలే కీలక పాత్ర వహిస్తున్నారని,అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారని అన్నారు. చాత్రాలయ బాలికలకు సహకారం అందిస్తామన్నారు. డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ బాలికలను విద్యారంగంలో అందరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి అన్ని రంగాలలో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వాలు,సామాజిక సేవా సంస్థలు బాలికలను ప్రోత్సహించడానికి ముందుకు వస్తున్నాయని ఆ అవకాశాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.
ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సుదర్శనం శెట్టి, డాక్టర్ సహదేవుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, ఆత్మకూరు రవికుమార్,లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నిజాముద్దీన్,కోశాధికారి అమిదేల జనార్ధన్,చాత్రాలయ నిర్వాహకులు మోక్షేశ్వరుడు , చాత్రాలయ బాలికలు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి మోడీ కర్నూలు పర్యటనను విజయవంతం చేయండి

**-కర్నూలు జిల్లా బిజెపి నాయకులు శ్రీరాములు యాదవ్.**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**16వ తేదీన కర్నూలు జిల్లాకు విచ్చేయుచున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన ను, సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా నాయకులు శ్రీరాములు యాదవ్ విజ్ఞప్తి చేసారు. ఇటీవల ప్రవేశపెట్టిన నూతన జిఎస్టి విధానం సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెలియజేయడానికి ఈ సభ ఉంటుందని తెలియజేశారు.అందరికీ అవసరమయ్యే సబ్బులు, టూత్ పేస్టులు మరియు బ్రెడ్ మొదలగు వాటిపై ఎలాంటి టాక్స్ లేకుండా, అదేవిధంగా జీవితాన్ని కాపాడే దాదాపు 39 రకాల మందులు మరియు డ్రగ్స్ పై ఎలాంటి టాక్స్ లేకుండా, అదేవిధంగా రైతులకు సంబంధించి మిషనరీస్, ఇరిగేషన్ ఎక్విప్మెంట్స్ పై కేవలం 5% మాత్రమే విధించడం విధించడం జరిగింది. ఇది రైతులకు ఎంతగానో సహకరిస్తుందని తెలియజేశారు.. కేవలం పొగాకు ఉత్పత్తులు, పాన్ మసాలాలు మరియు లగ్జరీ గూడ్స్ పై మాత్రమే 40% టాక్స్ విధించడం జరిగిందని ఈ విధమైనటువంటి పన్ను విధానం భారతదేశ అభివృద్ధికి భారతదేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి ఎంతగానో దోహదం చేస్తుందని బిజెపి జిల్లా నాయకులు శ్రీరాములు యాదవ్ తెలియజేశారు.. ఈ అన్ని విషయాలు ప్రజలతో పంచుకోవడానికి శ్రీ నరేంద్ర మోడీ గారు 16 తారీఖున కర్నూలు జిల్లాకు విచ్చేయుచున్న సభను జయప్రదం చేయవలసిందిగా ప్రజలను, పార్టీ శ్రేణులను ఆయన కోరారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం ఉదయం కొల్ల బత్తుల కార్తీక్ నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో అధికారుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, సహచర అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లా పరిపాలనలో సమర్థత, పారదర్శకతను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల ఫలితాలను ప్రజలకు చేరవేసే దిశగా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

# ఈతకు వెళ్లిన వ్యవసాయ విద్యార్థి మృతి








**మహానంది, అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది సమీపంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి జనార్ధన్ నాయక్(21) ఈతకు వెళ్లి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. కళాశాల సమీపంలోని పాలేరు వాగు వద్ద సుమారు ఆరుగురు విద్యార్థులు ఈతకు వెళ్లారు. అందరూ ఈతకు వెళ్ళగా జనార్ధన్ నాయక్ తనకు ఈత రాని విషయాన్ని తోటి విద్యార్థులతో చెప్పలేదు. చెప్పకుండా ఈతకు దిగగా అక్కడే ఉన్న గుంతల్లో ఇరుక్కుపోయిన జనార్ధన్ నాయక్ బయటికి రాలేకపోయాడు. గుర్తించిన తోటి విద్యార్థులు పాలేరు వాగు చుట్టుపక్కల గాలించగా స్పృహ తప్పి పడిపోయి ఉన్న జనార్ధన్ నాయక్ ను పాలేరు వాగు లోని గుంతలో గుర్తించారు. అప్పటికే తీవ్ర అస్వస్థతకు గురైన బాధితుడిని చికిత్స నిమిత్తం నంద్యాల ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి, సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించడంతో పాటు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతి చెందిన విద్యార్థి జనార్ధన్ నాయక్ మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



# బిట్ కాయిన్ పెట్టుబడుల పేరుతో మోసాలు.

**అన్ లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 11 )** బిట్ కాయిన్ పెట్టుబడుల పేరుతో మోసాలు జరుగుతున్నాయని, అన్ లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం తెలిపారు. బిట్ కాయిన్లో రూ. 5 వేలు పెట్టుబడి పెడితే మూడు గంటల్లోనే రూ. లక్ష అయ్యింది. కావాలంటే కింద ఉన్న స్క్రీన్షాట్లు చూడండి అంటూ కొత్త నంబర్లు లేదా తెలిసిన వ్యక్తుల నంబర్ల నుండి మీకు లింకులు వస్తున్నాయా జాగ్రత్త అది సైబర్ నేరగాళ్ల పనేననిగుర్తించండని ఈ తరహా వచ్చిన లింకు తెరిచి పెట్టుబడి పెట్టండి అని మీకు సందేశం వస్తే. ఏమాత్రం ఆలోచించకుండా లింకు తెరిచి పెట్టుబడి పెడితే అంతే సంగతులు.పెట్టుబడులు పెడితే లాభాలు వస్తున్నాయంటూ ఫాలోవర్లకు నకిలీ లింకులు పంపిస్తున్నారు. పెట్టుబడులు పెట్టాలంటూ, బిట్ కాయిన్, క్రిప్టో కరెన్సీలలో మదుపు చేస్తే లాభాలంటూ స్నేహితులకు సందేశం పంపిస్తారు. మోసపోయాక గుర్తిస్తున్నారు... నమ్మించేందుకు లాభాలు వచ్చినట్లు కొన్ని ఫొటోలు చూపిస్తారు. కొందరు ఆ సందేశాలు చూసి లింకు ద్వారా రూ.లక్షల్లో నగదు పెడుతున్నారు.తొలుత లాభాలు వచ్చినట్లు చూపించే నేరగాడు భారీగా సొమ్ము పెట్టాక డబ్బు తిరిగి తీసుకునేందుకు వీలు లేకుండా చేస్తాడు. ఖాతా నిర్వహించే అసలు వ్యక్తికి ఫోన్ చేసినప్పుడు మోసపోయామని బాధితులు గుర్తిస్తున్నారు. ఇలాంటి సందేశాలు వచ్చినప్పుడు ఎట్టి పరిస్థితుల్లో వాటిని నమ్మకండి ముఖ్యంగా టెలిగ్రామ్ / ఫేస్బుక్ లో డబ్బులు ఇన్వెస్ట్ చేసేదానికి లింక్ వస్తే అసలు క్లిక్ చేయకూడదు.అలా క్లిక్ చేస్తే సున్నితమైన మీ డేటా వాళ్ల చేతిలోకి వెళ్తుంది కనుక ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయడానికి ప్రయత్నించకండి ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని, ఈ తరహా మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు విజ్ఞప్తి చేశారు.

# ప్రధానమంత్రి సభా ప్రాంగణంలో కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శించిన మంత్రులు అధికారులు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ అక్టోబర్ 11 )** ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో పర్యటన ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశమునకు హాజరైన రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ భరత్ , రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖా మంత్రి వర్యులు బీ.సీ జనార్ధన్ రెడ్డి , కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితా రెడ్డి , కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాజి నీటి పారుదల శాఖామాత్యులు శ్రీదేవినేని ఉమా మహేశ్వరరావు డి.సి.ఎం.ఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ కుర్నూల్ పార్లమెంట్ టి.డి.పి ఉపాధ్యక్షులు పుల్లయ్య అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు




**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్)** శనివారం నాడుపాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన సుమారు రూ.5,81,720 విలువగల చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. శనివారం కల్లూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారుల్లో కొత్త కాపు రమాదేవికి రూ.42,136, తిరుపతి పాపారాయుడు (డెత్) కుటుంబానికి రూ.4,60,505, బైరెడ్డి క్షత్రపతి రెడ్డికి రూ.79,079 చెక్కులు పంపిణీ చేశారు. సిఎం రిలీఫ్ ఫండ్ నుండి సహాయం అందుకున్న వారు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈ నెల 16న ప్రధాని మోదీ రాక ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి





**ఓర్వకలు ప్రతినిధి, అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్)**ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు పర్యటనను పురస్కరించుకుని, నన్నూరు టోల్‌గేట్ సమీపంలోని రాగమయూరి సభ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఫరూక్, టిటిడి పాలకమండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ పరిశీలించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు విజయవంతంగా నిర్వహించాలని మంత్రి అధికారులకు సూచించారు. భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.

# సీఎం జీఎస్టీ సభ ఏర్పాట్లపై మంత్రుల సమీక్ష




**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 11, (రిపబ్లిక్ న్యూస్)**ప్రధాని మోడీ అక్టోబర్ 16న కర్నూలు జిల్లాలో నిర్వహించే జీఎస్టీ బహిరంగ సభ ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డినేతృత్వంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలో ఉన్న కంట్రోల్ రూమ్‌లో సమీక్ష జరిగింది. భద్రత, రవాణా, త్రాగునీరు, భోజన ఏర్పాట్లపై చర్చించి ట్రాఫిక్ నియంత్రణ కోసం టోల్ గేట్లను తాత్కాలికంగా మూసివేయాలని సూచించారు. సీనియర్ ఐఏఎస్ వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# నర్సాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు వేగవంతం



**అక్టోబర్ 11 ( రిపబ్లిక్ న్యూస్ ) నర్సాపూర్ ప్రతినిధి.** ఇటీవలి భారీ వర్షాల కారణంగా సింగూరు జలాలు విడుదల కావడంతో మంజీరా నది తీరంలో ఉన్న ప్రధాన పైప్‌లైన్ లీకేజీ కారణంగా మిషన్ భగీరథ ద్వారా నర్సాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు హైదరాబాద్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆవుల రాజిరెడ్డి గారు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి గారు, నీటి సరఫరా సమస్యను పరిష్కరించేందుకు జిల్లా ఇంజనీర్–ఇన్‌చీఫ్ కృపాకర్ రెడ్డి గారికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. తదనంతరం సంబంధిత శాఖాధికారులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పర్యవేక్షణలో మరమ్మత్తు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. తద్వారా నర్సాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా త్వరలోనే పునరుద్ధరించబడుతుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ తనిఖీలు





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11( రిపబ్లిక్ న్యూస్)**జిల్లాలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుతున్న వైద్యసేవలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పీహెచ్‌సీని తనిఖీ చేయడంతోపాటు అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. దవాఖాన లో ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు, రోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. గత నెలలో ఈ పల్లె దవాఖాన పరిధిలో ఎన్ని డెలివరీ లు అయ్యాయి, అవి ఏ ఆసుపత్రులలో అయ్యాయో అని ఆరాతీశారు. పల్లె దవాఖాన లో పరిశుభ్రంగా ఉంచుకోవడం , వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించడం లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలీసులను చూసి ట్రాక్టర్ ను వదిలేసి పారిపోయిన డ్రైవర్

**అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ -ట్రాక్టర్ కు ఎలాంటి నెంబర్ ప్లేట్ లేదు..**

**కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న యాలాల ఎస్సై విఠల్ రెడ్డి**





**యాలాల అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**ట్రాక్టర్ కు నంబర్ ప్లేట్ లేకుండా , ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా కాగ్నా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను గుర్తించిన యాలాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. యాలాల ఎస్. ఐ. విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం ప్రకారం శుక్రవారం అర్థ రాత్రి కాగ్నా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం తో పోలసులు వెళ్లగా ట్రాక్టర్ డ్రైవర్ పోలీసులను చూసి ట్రాక్టర్ ను వదిలి పారిపోవడం జరిగింది. ఎటువంటి అనుమతులు లేకపోవడం తో పోలీస్ సస్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని యాలాల ఎస్. ఐ. తెలిపారు. కాగా ఇట్టి ట్రాక్టర్ యాలాల మండలం అగ్గనూరు గ్రామానికి చెందినదిగా గుర్తించనైనది. ఈ ట్రాక్టర్ కు ఎటువంటి నెంబర్ ప్లేట్ లేదని దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు. అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

# ఇసుక ట్రాక్టర్ కు అడ్డు వస్తే చంపేస్తాం..



## బషీరాబాద్ మండల్ లో చెలరేగిపోతున్న ఇసుక బకాసూరులు

**పోలీసులు పైకి ట్రాక్టర్ ఎక్కించి చంపే ప్రయత్నం**

**అధికారులు అంటే లెక్క లేని వైనం**

**కేసులు కాకుండా అడ్డుగా రాజకీయ నాయకులు**




**బషీరాబాద్ అక్టోబర్ 11 (ప్రజా రిపబ్లిక్)**

బషీరాబాద్ మండలం లో ఇసుక మాపియా చెలరేగిపోతుంది. అధికారుల ప్రాణాలను కూడా లెక్కచేయడం లేదు ఈ మాపియా.. ఇసుక ట్రాక్టర్ లకు అడ్డుగా వస్తే ఇసుక ట్రాక్టర్ తో పైకి ఎక్కించి చంపే స్థాయికి ఎదిగింది బషీరాబాద్ మండల్ ఇసుక ముఠా. పోలీసుల ప్రాణాలకు ఈ ఇసుక మాపియా తో ప్రాణ హాని పొంచి ఉంది. ఇంత జరుగుతున్న వీరిపైన బలమైన కేసు లు పెటగకుండా అడ్డుగా రాజకీయ నాయకులు నిలుస్తున్నారు. పోకిసుల ప్రాణాలనే లెక్క చేయని ఇసుక మాపియా ప్రజలు అడ్డుగా రోడ్ల పైన వస్తే ఇంకేమైనా ఉందా మార్గ మద్యం లో వీరు నడిపించే విపరీతమైన స్పీడ్ కు అనొకొని సంఘటనలు జరుగుతే పట్టించుకునే నాథుడే లేదు. ఇసుక మాపియా వెంటనే ప్రజలు ఓట్లు వేసి ఎన్నుకునే ప్రజా ప్రతినిధులు ఉన్నప్పుడు మామలు జనాలకు ఇంకా దిక్కెవర్ ఉంటారని ప్రజలు వాపోతున్నారు. బషీరాబాద్ మండలం లో శుక్రవారం అర్ధరాత్రి ఎక్మాయ్ వాగు నుండి ఇసుక తరలిస్తున్న సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలం కి వెళ్లి ట్రాక్టర్ ను పట్టుకొని వివరాలు అడగగా మీకు ఎందుకు చెప్పాలి అని ట్రాక్టర్ కు అడ్డు వస్తే పోలీసుల పైకి ఎక్కించే ప్రయత్నం చేసి పారిపోయాడు ట్రాక్టర్ డ్రైవర్ బాలకృష్ణ. పరారి లో ఉన్న డ్రైవర్ బాలకృష్ణ ను తపించేందుకు రాజకీయ నాయకులు పోలీస్ స్టేషన్ కి క్యూ కట్టారు. ఎలాగైనా కేసు కాకుండా చూడాలని రాజకీయ పలుకు బడి ఉన్న నేతల తో మంతనాలు సాగిస్తున్నారు. విషయం ఏమిటి అంటే చిన్న చిత్తక ఉద్యోగాలు చేసుకొనే పోలుసులకు సంఘటన స్థలం లో ఏదయినా సంఘటన జరిగితే దానికి బాద్యులు ఎవరు అని కేసులు కాకుండా ఆపే ప్రజా ప్రతినిధుల పైన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరో సంఘటన ఇసుక అక్రమ రవాణా చేస్తు వదిలేసి వెళ్లిన ట్రాక్టర్ ను తీసుకువస్తున్న సమయం లో యజమాని జమ్లా నాయక్ కు చెందిన చవాన్ శ్రీను కు పోలీసులకు మార్గ మద్యం గొడవ అయ్యింది. ఎలాగోలా పోలీస్ లు ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కి తరలించారు.

బషీరాబాద్ మండల్ లో ఇసుక మాపియ రోజు రోజుకు ఇలా చేలా రేగి పోతుంటే వీరికి అడ్డుకట్ట వేసేదే లేదా అని వీరి ఆగడాలతో అటు అధికారులకు ఇటు ప్రజలకు హాని జరిగే ప్రమాదం ఉందని పై స్థాయి అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని ఇసుక మాపియా ను అడ్డుకొని వీరిభారీ నుండి అనుకోని సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# హైందవ చైతన్యమే భారత దేశ సంక్షేమం

**విజయవంతంగా పథ సంచలన్**

**అడగడుగున పూల వర్షం**

**ఈ దేశం నాది అనే భావనతో**

**పథ సంచలన్ కార్యక్రమం**









**తాండూరు అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్)**

హైందవ చైతన్యమే భారత దేశ సంక్షేమం నాందితో ప్రారంభమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేటికీ 100 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం తాండూరు పట్టణంలోని పురవీధుల గుండా పథ సంచలన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పథ సంచలన్ ర్యాలీ పట్టణంలోని 9 బస్తీల నుంచి కర సేవకులు ,హిందూ వాదులు పాల్గొని సంటితంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి అడుగడుగునా భారతదేశ భక్తిని చాటుతూ పూల వర్షాన్ని వ్యాపారస్తులు, సమాజ సేవకులు, హిందూ వాదులు కురిపించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పథ సంచలన్ కార్యక్రమానికి ముగింపు పలికారు. ఈ సందర్భంగా పలువురు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతినిధులు మాట్లాడుతూ. 1925న ప్రారంభమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేటికీ వందేళ్లు పూర్తి చేసుకోవడంతో ఈ విజయదశమిన ప్రతి గ్రామాలలో పండగ వాతావరణంతో నేడు నగరాలలో కూడా పథ సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. హైందవ చైతన్యం కోసం ఈ ర్యాలీ అని అన్నారు. ఈ దేశం నాది అనే భావన అందరిలో కలగాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని అని అన్నారు.

# ప్రతి విద్యార్థి చదువుపై మాత్రమే దృష్టి పెట్టి భవిష్యత్తు కోసం ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలి.

**- జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్**







**మెట్టుపల్లి అక్టోబర్ 11 రిపబ్లిక్ న్యూస్:-**

జగిత్యాల జిల్లా మెట్పల్లి లో శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఆరపేట లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సదస్సుకి ముఖ్య అతిధిగా హాజరు అయిన ఆయన మాట్లాడుతూ, జీవితంలో ఉన్నత శిఖరాల్ని అధిరోహించడానికి బాల్యం నుండే చదువుపై దృష్టి పెట్టి ఒక లక్ష్యం సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఇప్పుడు మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశలు ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో చదువుని మధ్యలో ఆపివేయొద్దని సూచించారు. స్కూల్ లో కానీ, ఇంటి వద్ద కానీ ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడినా, ప్రవర్తించినా మౌనం వహించకుండా టీచర్స్ ద్వారా కానీ, పేరెంట్స్ ద్వారా కానీ పోలీసులును ఆశ్రాయించాలని సూచించారు. అనంతరం బాలికలకు అండగా ఉన్న పొక్సో మరియు ఇతర చట్టాల గూర్చి సీఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్ లు విద్యార్థులకు అవగాహనా కల్పించారు. అనంతరం జడ్జి అరుణ్ కుమార్ పాఠశాల లోని తరగతి గదుల్ని, వంట గదిని, స్టోర్ రూమ్ ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రిన్సిపాల్ డి. మాధురి, వైస్ ప్రిన్సిపాల్స్ మీనాక్షి, శ్యామల, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, గజెల్లి రాందాస్, పడిగేల శ్రీనివాస్, ఓగులపు శేఖర్, ఒజ్జెల శ్రీనివాస్, కాజీపేట ప్రవంతి, మగ్గిడి నర్సయ్య, నిగా రాజేష్, రాజశేఖర్, నవీన్, పురుషోత్తం మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యాలాల ఖండ శాఖ ఆధ్వర్యంలో పథ సంచలన్





**యాలాల అక్టోబర్ 11 (రిపబ్లిక్ న్యూస్).**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ధి ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం యాలాల మండల కేంద్రం లో యాలాల ఖండ ఆధ్వర్యంలో పథ సంచలన్ కార్యక్రమం విజయవంతం జరిగింది. ఈ కార్యక్రమంలో గణవేష దారి స్వయంసేవకులు ,బాల విద్యార్థులు ఇలా మొత్తం రెండు వందల కు పైగా స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ సంచలన కార్యక్రమానికి పెద్దలు బాలేశ్వర్ గుప్తా , సిద్రాల శ్రీనివాస్ , రవీందర్, ఆకుల బస్వరాజ్, నాగారం పాండు గౌడ్, జంగం యాదగిరి, బసంతి, యాదయ్య, బాయిమీది అశోక్, వేంకటగిరి రాజు, గొల్ల చందు, సాయి, అనీల్ నర్సిములు, జిల్లా కార్యవాహ సంగమేశ్వర్ , జిల్లా సహ కార్యవాహ తలారి గోపాల్ ,జిల్లా ప్రబారి సిద్ధిరామేశ్వర్, జిల్లా శారీరిక ప్రముఖ్ తలారి చంద్ర శేఖర్ ,జిల్లా కుటుంబ సహ ప్రబోధన ప్రాముఖ్ నల్ల హన్మప్ప ,టీ. పస్. సభ్యులు యాలాల ఖండ ప్రబారి కృష్ణ కుమార్ , కార్యవాహ శివరాజ్ మరియు ఖండ కార్యకారిణి స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.



